
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
గురువారం 9 మే 2024



అరుదైన అపూర్వ ఘట్టానికి బెజవాడ వేదికైంది. మూడు ప్రధాన పార్టీల అధినేతల ప్రచార రథానికి బందరురోడ్డు బ్రహ్మరథం పట్టింది. బుధవారం రాత్రి నగరంలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షోకు జనం పోటెత్తారు. ప్రధాని మధ్యలో నిలబడగా, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెరోపక్క నిలబడి అశేష జనానికి అభివాదాలు చేశారు. కనులపండువగా సాగిన ఈ కలయికను చూసేందుకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా అభిమానులు, కార్యకర్తలు తరలిరావడంతో బందరురోడ్డు కిక్కిరిసిపోయింది. రోడ్ షో మొత్తంలో ముగ్గురు నేతలు ఎలాంటి ప్రసంగం చేయకపోయినా.. జనాల జయజయధ్వానాలతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

రథసారథులకు బ్రహ్మరథం



బందరురోడ్డులో రోడ్ షోకు హాజరైన జనానికి అభివాదం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్



రోడ్ షోలో పాల్గొన్న అమరావతి రైతులు



ప్లకార్డుతో పాల్గొన్న ఓ వృద్ధురాలు

ప్రభంజనంలా ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో

- బందరురోడ్డుకు భారీగా వచ్చిన అభిమానులు, కార్యకర్తలు
- ప్రధానితో కలిసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ అభివాదం
- ఐజీఎంసీ నుంచి బెంజిసర్కిల్ వరకు సాగిన రోడ్ షో
- అడుగడుగునా పండుగ వాతావరణంలా ఏర్పాట్లు
- భారీ పోలీస్ బందోబస్తు మధ్య ముందుకు సాగిన నేతలు
- అణువణువూ జల్లెడ పట్టిన భద్రతా సిబ్బంది



బందరురోడ్డులో జనం కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలు

విజయవాడ, మే 8 (ఆంధ్రజ్యోతి) : బందరురోడ్డు జనసంద్రాన్ని తలపించింది. టీడీపీ, జనసేన, బీజేపీ జెండాలు రెపరెపలాడాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్వహించిన రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి మొదలైన రోడ్ షోలో ప్రధానితో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. రోడ్ షో.. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి ప్రారంభమైనప్పటికీ జనం నిలబడే గ్యాలరీలు మాత్రం పీవీపీ మాల్ నుంచి ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి జనానికి అభివాదాలు చేసుకుంటూ ముగ్గురు నేతలు ముందుకుసాగారు. కాగా, రోడ్డుకు కుడివైపున బీజేపీ నేతలు పది రకాల వేదికలను ఏర్పాటు చేశారు. ఒక్కో వేదికపై ఒక్కో మతంవారు స్వాగతం పలికేలా వినూత్నంగా ఏర్పాట్లు చేశారు. రోడ్డు మొత్తాన్ని బ్లాక్‌లుగా, గ్యాలరీలుగా విభజించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మూడు పార్టీల కార్యకర్తలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత ఆయా గ్యాలరీల్లోకి పంపారు. మంచినీళ్ల సీసాలను కూడా అనుమతించలేదు. ఎంజీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాలపైకి ఎవరూ వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గంటపాటు రోడ్ షో సాగగా, ముగ్గురు నేతలకు జనం జేజేలు పలికారు. రోడ్డు షో ముగిసే సమయంలో బెంజిసర్కిల్ వద్ద ఉన్న వేదిక దగ్గర తోపులాట జరిగింది. గ్యాలరీల్లో ఉన్న వారంతా బారికేడ్లను ధ్వంసం చేసుకుంటూ ప్రధాని వాహనం వెంట వచ్చారు. దీంతో అప్పటికే ఎండ్ పాయింట్ వద్ద జనం ఎక్కువగా ఉన్నారు. ముందున్న వారంతా ఒక్కసారిగా రావడంతో తోపులాట జరిగింది. షో ముగిసిన తర్వాత జనం బయటకు వెళ్లడానికి ప్రయత్నించారు. అప్పటికే ముగ్గురు నేతలు విశ్రాంతి గదిలో ఉండటంతో పోలీసులు ఎవరినీ బయటకు పంపలేదు. చివరికి బారికేడ్లను తొక్కుకుంటూ జనం బయటకు వచ్చారు. దీంతో పోలీసులు చేతులెత్తేశారు.

మార్షల్ ఆర్ట్స్‌పై ప్రత్యేక ప్రదర్శన

మోదీ రోడ్ షో సందర్భంగా కొంతమంది క్రీడాకారులు మార్షల్ ఆర్ట్స్‌పై ప్రత్యేక ప్రదర్శన చేశారు. బెంజిసర్కిల్ పెట్రోలు బంకు వద్ద ఈ ప్రదర్శన నిర్వహించారు. ఆపద సమయంలో యువతులు ఎలా ఎదుర్కోవాలో క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ ప్రదర్శనను మహిళలు ఆసక్తిగా తిలకించారు.







అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయిన బందరురోడ్డు

జంక్షన్‌లో జనమే జనం



హనుమాన్ జంక్షన్ బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

పవన్ కల్యాణ్ బహిరంగ సభ విజయవంతం

- మండుటెండలో వేచి ఉన్న అభిమానులు, కార్యకర్తలు
- సౌమ్యంగా మాట్లాడి ఆకట్టుకున్న జనసేనాని
- ప్రధాన సమస్యల పరిష్కారానికి అభయం

హనుమాన్ జంక్షన్/హనుమాన్ జంక్షన్ రూరల్, మే 8 : జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ హనుమాన్ జంక్షన్‌లో నిర్వహించిన బహిరంగ సభ విజయవంతమైంది. నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ద్విచక్రవాహనాలు, ఆటోల్లో జనం హాజరయ్యారు. మండుటెండను కూడా లెక్కచేయకుండా సభా వేదిక సమీపంలోని భవనాలపైకి ఎక్కి పవన్ కోసం వేచి చూశారు. మధ్యాహ్నం ఒంటిగంటకు పవన్ సభాస్థలి వద్దకు చేరుకున్నారు. మధ్యాహ్నం 2.20 గంటల వరకూ సభ జరిగింది. జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేశ్‌బాబు ప్రారంభోపన్యాసం చేశారు. తరువాత గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం కూటమి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి కొద్దిసేపు మాట్లాడారు. ఆ తర్వాత పవన్ ప్రసంగించారు. రహదారిపై ప్రత్యేక వాహనం మీద వారాహి విజయభేరి పేరుతో వేదిక ఏర్పాటు చేశారు. మూలకొట్టు సెంటర్ నుంచి హెచ్ మార్ట్ వరకు రహదారి రెండు మార్గాల్లోనూ భారీ ఎత్తున జనం నిండిపోయారు. విజయవాడ నుంచి జంక్షన్ చేరుకునే వరకు దారి పొడవునా అభిమానులు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, వీరమహిళలు నీరాజనాలు పలికారు.

టీ గ్లాసుతో ఉత్సాహం

మచిలీపట్నం కూటమి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ఉదయం 10 గంటలకే సభావేదిక వద్దకు చేరుకున్నారు. పవన్ రావడం ఆలస్యం అవుతుందని తెలిసి కాలక్షేపం కోసం వేదిక సమీపంలో ఉన్న టీ దుకాణంలోకి వెళ్లి టీ తాగారు. తనతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు కూడా టీ ఇప్పించారు. తాగుతున్న టీ గ్లాసును పైకి చూపిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. పవన్ వచ్చేంత వరకు సమయం వృథా చేయకుండా బాపులపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

నేడు లేదా రేపు నగరంలో పవన్ పర్యటన

బెజవాడలో ప్రచారం చేయాలన్న చంద్రబాబు

సానుకూలంగా స్పందించిన జనసేనాని

వివరాలు లోపలి పేజీలో...

మల్లవల్లి రైతులకు న్యాయం చేస్తాం..

రాష్ట్ర భవిష్యత్తు కోసం పారిశ్రామికవాడ అభివృద్ధికి (ఏపీఐఐసీ) భూములిచ్చి నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. వారాహి విజయభేరి సభలో ఆయన మాట్లాడుతూ మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. కాగా, పవన్ ప్రసంగం ఆద్యంతం సౌమ్యంగా సాగింది. ఎమ్మెల్యే వంశీని కూడా గారు అంటూ సంబోధిస్తూ మాట్లాడారు. కాగా, పలు ప్రధాన సమస్యలపై స్థానిక రైతులతో కలిసి నేతలు వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల గోపాలకృష్ణ, తుమ్మల ఉదయ్ వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలోని ప్రతి విషయాన్ని చదివిన పవన్ అరాచక పాలన పోయి అభివృద్ధి జరగాలంటే బాలశౌరి, వెంకట్రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బాలశౌరి చిన్నగా మాట్లాడినా సమస్యలపై అవగాహనతో ఉంటారని, పగిలిన గాజు ఎంత పదునుగా ఉంటుందో అంత పదునుగా పార్లమెంటులో ప్రజావాణి వినిపించగలడని పవన్ పేర్కొన్నారు. సంవత్సరం పాటు కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా పనిచేసిన యార్లగడ్డ వెంకట్రావు వినూత్న పథకాల ద్వారా రైతులకు సేవలందించారని, ఆయన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారన్నారు. వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీ మాయమాటలు నమ్మి, క్రాస్ ఓటింగ్ వేసి కూటమి ధర్మానికి విఘాతం కలిగించొద్దని జనసేనాని పవన్ కల్యాణ్ తన పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను కోరారు. మచిలీపట్నం ఎంపీ ఓటు జనసేన పార్టీకి వేసి, ఎమ్మెల్యే ఓటు వైసీపీకి వేయించుకోవాలని చూస్తున్నారని, కార్యకర్తలు జాగ్రత్త వహించాలన్నారు. వంశీ చెప్పే మాయమాటలకు, ఆయనిచ్చే రూ.2 వేలకు ప్రలోభపడి టీడీపీ అభ్యర్థికి అన్యాయం చేయకూడదన్నారు. సోదరి లాంటి నారా భువనేశ్వరిపై అమానుషంగా ప్రవర్తించిన వంశీకి బుద్ధి చెప్పాలన్నారు. పెనమలూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోడె ప్రసాద్, నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థసారథి, దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్‌ను గెలిపించాలన్నారు. వేదికపై మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, జనసేన యువనేత గరికపాటి శివశంకర్, బీజేపీ గన్నవరం నాయకులు డాక్టర్ ఫణి తదితరులు ఉన్నారు. టీడీపీ, జనసేన నాయకులు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, వడ్డి శివనాగేశ్వరరావు, చిరుమామిళ్ల సూర్యం, వడ్రాణం హరిబాబు, ఆళ్ల గోపాలకృష్ణ, వీరమాచనేని సత్యప్రసాద్, వేముపల్లి శ్రీనివాసరావు తదితరులు సభా కార్యక్రమాలను పర్యవేక్షించారు. సినీనటుడు వడ్డి మహేశ్ కూడా సభా వేదిక వద్ద సందడి చేశారు.

నీటికుంటలో పడి ఇద్దరు బాలికలు మృతి

దొనబండ రాతిక్వారీ వద్ద ఘటన

- మృతులిద్దరూ అక్కాచెల్లెలు
- బట్టలు ఉతికేందుకు వెళ్లి దుర్మరణం

కంచికచర్ల రూరల్, మే 8 : పరిటాల శివారు దొనబండ రాతిక్వారీ వద్ద ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. ఎస్సై సుబ్రహ్మణ్యం కథనం ప్రకారం రాతిక్వారీలో పని చేసుకుని జీవించే శివన్‌జానీ-సావిత్రికి నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు పాపలు, ఒక బాబు. వీరిలో లక్ష్మీజానీ (13), రాధాజానీ (12) బుధవారం ఉదయం క్వారీ నీటి కుంటలో బట్టలు ఉతికేందుకు వెళ్లారు. వారిలో ఒకరు ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయారు. కాపాడేందుకు మరొకరు ప్రయత్నించడంతో ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. వారితో పాటు తోడు వెళ్లిన బంధువుల పిల్లాడు చంటి ఇంటికి వెళ్లి సమాచారం ఇచ్చాడు. హుటాహుటిన బంధువులు అక్కడకు చేరుకున్నారు. అప్పటికే బాలికలిద్దరూ మృతిచెందారు. లక్ష్మీజానీ తొమ్మిదో తరగతి, రాధాజానీ ఎనిమిదో తరగతి పూర్తిచేశారు. వేసవి సెలవులకు ఇంటి వద్దే తల్లిదండ్రులతో ఉంటున్నారు. ఒడిశాకు చెందిన ఈ కుటుంబం 30 ఏళ్ల క్రితమే దొనబండకు వచ్చి క్వారీల్లో కూలి చేసుకుంటూ జీవిస్తోంది. కష్టపడి పనిచేసుకుంటూ ఇద్దరి పిల్లలను చదివించుకుంటున్నామని, కాలం ఇలా ఒకేసారి ఇద్దరినీ తమ నుంచి దూరం చేసిందని తల్లిదండ్రులు బోరుమన్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు నీటికుంటలో ఉన్న ఇద్దరు బాలికల మృతదేహాలను బయటకు తీయించి, పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపత్రికి పంపి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల విధుల్లో అధికారుల పాత్ర కీలకం

» కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

గుడివాడ రూరల్, మే 8 : సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం స్థానిక వీకేఆర్‌వీఎన్‌బీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోలింగ్ ముందు రోజు రిసెప్షన్ సెంటర్‌కు ఉద్యోగులు సకాలంలో చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయటం జరుగుతుందన్నారు. దివ్యాంగులు, గర్భవతులు, కేన్సర్ వంటి దీర్ఘకాల అనారోగ్య సమస్యలు గల వారికి మాత్రమే మినహాయింపు ఉంటుందని, చిన్న చిన్న అనారోగ్య కారణాలతో మినహాయింపు కోరవద్దని సూచించారు.



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి

శిక్షణకు వచ్చిన అందరూ ఎన్నికల సంఘం ఉద్యోగులుగా పరిగణింపబడతారన్నారు. ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలని సూచిస్తూ, నిబంధనల పట్ల అవగాహన కలిగి, అనవసరమైన మానసిక ఒత్తిడికి గురికాకుండా పోలింగ్ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఉద్దేశపూరకంగా పొరపాటు చేస్తే సహించబోమని, పొరపాట్లపై థర్డ్ పార్టీ ఫిర్యాదు చేస్తే సమస్యల్లో చిక్కుకుంటారని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్‌లను కనెక్ట్ చేయటంలో సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి కృషి చేయాలన్నారు. గుడివాడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



కొండపల్లి రోడ్డుషోలో కేశినేని శివనాథ్, వసంత కృష్ణప్రసాద్

వైసీపీ కుట్రలు తిప్పి కొట్టాలి

» రాయలసీమ నుంచి 200 మంది రౌడీలను దించారు

» ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడేందుకు కుయుక్తులు

» ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తా

» మైలవరం కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్

ఇబ్రహీంపట్నం, మే 8 : మైలవరంలో తనను ఓడించేందుకు రాయలసీమ నుంచి 200 మంది రౌడీ మూకలను రప్పించి ఎన్నికల్లో దౌర్జన్యాలు చేసేందుకు అధికార పార్టీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని బీజేపీ, జనసేన బలపర్చిన మైలవరం కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం విజయవాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి కొండపల్లి మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా వసంత మాట్లాడుతూ, నియోజకవర్గంతో ఏ సంబంధం, బంధుత్వం లేనివారిని ఇక్కడ దిగుమతి చేసుకోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటో చెప్పాలని, ఇక్కడ తమ నేతలపై నమ్మకం లేక ఆపని చేస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. వైసీపీ కుట్రలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. కూటమి నేతలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు జంపాల సీతారామయ్య, జనసేన నాయకులు అక్కల రామ్మోహన్‌రావు (గాంధీ), బొలియశెట్టి శ్రీకాంత్, యర్రబోలు నాగేశ్వరరావు (వైఎన్నార్), బత్తిన శ్రీను, బీజేపీ నాయకులు నూతులపాటి బాల, టీడీపీ నేతలు చెన్నుబోయిన చిట్టిబాబు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, వాసు, బొర్రా జ్యోతి పాల్గొన్నారు.



చిన్నాపురంలో దేవినేని ఉమాతో కలిసి పర్యటిస్తున్న కొల్లు రవీంద్ర

కృష్ణాలో కూటమి అభ్యర్థులదే విజయం

» ఎన్నికల ప్రచారంలో దేవినేని ఉమా ధీమా

మచిలీపట్నం టౌన్, మే 8 : సీఎం జగన్‌రెడ్డి అప్రజాస్వామిక విధానాలు, కక్షసాధింపు చర్యలకు ప్రజలు విసిగిపోయారని, కృష్ణాజిల్లాలో ఉమ్మడి కూటమి అభ్యర్థులు బంపర్ మెజారిటీతో విజయ ఢంకా మోగిస్తారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు జోస్యం చెప్పారు. బుధవారం బందరు మండలం చిన్నాపురంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం గ్రామ సర్పంచ్ కాగిత గోపాలరావు, పెదయాదర గ్రామ సర్పంచ్ గల్లా తిమోతి, టీడీపీ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణలతో కలిసి మచిలీపట్నం అసెంబ్లీ కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికలు పేర్ని నాని అహంకారానికి, కొల్లు రవీంద్ర మంచితనానికి జరిగే ఎన్నికలన్నారు. అడుగడుగునా అవినీతి అక్రమాల్లో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



గుడివాడలో ఎన్నికల ప్రచారంలో వెనిగండ్ల రాము

ప్రజలు గెలవాలి.. ప్రజాస్వామ్యం నిలబడాలి : వెనిగండ్ల

గుడివాడ, మే 8 : ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి.. ధర్మం గెలవాలి.. ప్రజాస్వామ్యం నిలబడాలని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి వెనిగండ్ల పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని భరోసా కల్పించారు. విద్యుత్ చార్జీల బాదుడు, నిత్యావసర వస్తువులు, పెట్రో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. చెత్తపై పన్ను వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. గుడివాడలో గడ్డం గ్యాంగ్ అరాచకాలు పెరిగి పోయాయని, సమస్యలపై మాట్లాడితే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఉద్యోగులు ప్రభుత్వంపై తమ కసి నిరూపించారన్నారు. సైకో జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. ముస్లింల అభివృద్ధి, అభ్యున్నతి కూటమితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు యలవర్తి శ్రీనివాసరావు, వార్డు కమిటీల సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెదపులిపాకలో విచారణ జరుపుతున్న పోలీసు అధికారులు

జోగి రాజీవ్, వైపీపీ కార్యకర్తలపై అట్రాసిటీ కేసు..

పెదపులిపాకలో డీఎస్పీ విచారణ

పెనమలూరు, మే 8 : పెదపులిపాక గ్రామంలో ఈనెల ఐదున ప్రచారం సందర్భంగా జోగి రమేశ్ తనయుడు రాజీవ్, అతడి అనుచరులు సృష్టించిన అరాచకం, ఎస్సీ వర్గాలపై సాగించిన దమన కాండపై పత్రికల్లో వచ్చిన వార్తలను మాజీ ఎన్నికల సంఘం కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ ఎన్నికల సంఘానికి నివేదించడంతో అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. జోగి రాజీవ్, పెదపులిపాకకు చెందిన వైసీపీ కార్యకర్తలు సుబాని, ఫరీద్ బాషా, మాబు సుబాని, రబ్బానీలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆదేశించడంతో పెనమలూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రత్యేక డీఎస్పీ సుభాష్, స్థానిక సీఐ టీవీవీ రామారావులు గ్రామానికి వచ్చి బాధితుడు సుదర్శన్‌ను విచారించి ఆరోజు రాత్రి జరిగిన సంఘటన వివరాలను సేకరించారు. కమ్యూనిటీ హాలు వద్ద పోలీసులు దాదాపు రెండు గంటలపాటు విచారణ జరిపారు.

ఎస్సీ ఎస్టీ కేసులో మంత్రి జోగి రమేశ్ కుమారుడితో పాటు ఇతర నిందితులపై ఆది నుంచీ వివాద చరిత్ర ఉన్నట్టు గ్రామస్థులు తెలిపారు. ఇటీవల పెదపులిపాకలో జోగి రమేశ్ ప్రచారం సందర్భంగా నిందితుల్లో ఇద్దరు యువకులు టీడీపీ గుర్తు సైకిల్‌ను నేలపై పడేసి, సైకిల్‌కు వైసీపీ జెండాను కట్టి ఊరంతా ఈడ్చుకుంటూ వెళ్లి గ్రామంలో అరాచకాలు, రెచ్చగొట్టేందుకు ప్రయత్నిండం, ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి యువతను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

నేడో.. రేపో.. బెజవాడలో పవన్ పర్యటన!

» ప్రచారానికి రావాలన్న చంద్రబాబు

» సానుకూలంగా స్పందించిన జనసేనాని

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజయవాడ నగరంలో పర్యటించనున్నారు. గురు లేదా శుక్రవారాల్లో ఆయన పర్యటన ఉండొచ్చని టీడీపీ నాయకులు చెబుతున్నారు. బుధవారం నగరంలో ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో చంద్రబాబు, పవన్ కూడా పాల్గొన్నారు. రోడ్ షో అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను కలిసిన విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని, విజయవాడ తూర్పు టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్.. నగరంలో పవన్ కల్యాణ్ అభిమానులు ఎక్కువగా ఉన్నారని, ఆయన పర్యటిస్తే బాగుంటుందని చంద్రబాబును కోరారు. వారి అభ్యర్థన మేరకు చంద్రబాబు అక్కడే ఉన్న పవన్‌ను కోరారు. అవకాశం ఉంటే నగరంలో మూడు నియోజకవర్గాలను కవర్ చేస్తూ పర్యటించాలన్నారు. చంద్రబాబు సూచనకు సానుకూలత వ్యక్తం చేసిన పవన్ తప్పకుండా విజయవాడలో పర్యటిస్తానన్నారు. గురువారం సాయంత్రం లేదా శుక్రవారం ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేస్తామని పార్టీ శ్రేణులు తెలిపారు.

1,128 సీ-విజిల్ ఫిర్యాదులకు పరిష్కారం

» ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

కృష్ణలంక, మే 8 : ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసీసీ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 1,131 ఫిర్యాదులు రాగా 1,128 పరిష్కారమయ్యాయని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ)కు 2,867 ఫిర్యాదులొచ్చాయని, 2,782 పరిష్కారమయ్యాయని, ఓటర్ హెల్ప్‌లైన్ (1950) ద్వారా 571 వస్తే 571, ఎన్‌జీఎస్‌పీ ద్వారా 911 వస్తే 840, వాట్సాప్(9154970454)కు 48 రాగా 46, కాల్ సెంటర్ (0866- 2570051)కు 27 వస్తే 27, కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టం (సీఎంఎస్)కు 87 రాగా 82, సీఈవో మెయిల్స్‌కు 16 వస్తే 14 ఫిర్యాదులను పరిష్కరించినట్టు ఆయన తెలిపారు.

కృష్ణాలో 17,150మంది 'పోస్టల్' ఓటుహక్కు వినియోగం

మచిలీపట్నం, మే 8 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌ద్వారా 17,150మంది ఉద్యోగులు బుధవారం నాటికి తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్టు కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. గన్నవరంలో 1540మంది, గుడివాడలో 2373మంది, పెడనలో 1327మంది మచిలీపట్నంలో 3,400మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. అవనిగడ్డలో 3013మంది, పామర్రులో 1663మంది, పెనమలూరులో 2087మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని చెప్పారు. జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓట్లు ఉన్నవారు 1747మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్టు కలెక్టర్ తెలిపారు.

నేడు పోలీసులకు అవకాశం..

పోలీస్ సిబ్బంది, అధికారులు పోస్టల్‌బ్యాలెట్ ద్వారా గురువారం తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించినట్టు కలెక్టర్ బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ జిల్లాలకు ఎన్నికల విధుల నిమిత్తం వెళ్లిన పోలీస్ సిబ్బంది ఈనెల 8వ తేదీలోగా తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయిన విషయాన్ని రాష్ట్ర ఎన్నికలసంఘం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వో కార్యాలయాల్లో గురువారం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోలీస్‌సిబ్బంది ఓటుహక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించినట్టు తెలిపారు.

నేరుగా విజ్ఞాపనలు, ఫిర్యాదులు చేయొచ్చు : ఢిల్లీరావు

కృష్ణలంక, మే 8 : జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులను నిర్దిష్ట సమయాల్లో నేరుగా కలిసి విజ్ఞాపనలు చేయొచ్చని, ఫిర్యాదులు అందించవచ్చని, విషయ తీవ్రత మేరకు ఫోన్‌లోనూ సంప్రదించవచ్చని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.ఢిల్లీరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు వి.జస్టిన్, తిరువూరు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరభ్ శర్మ, విజయవాడ తూర్పు, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకుడు మదన్‌కుమార్ రోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు విజయవాడ బందరురోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం ఎదురుగా ఉన్న పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. వి.జస్టిన్ 8121490777, సౌరభ్ శర్మ 8121405777, మదన్‌కుమార్ 9154883050లు ఫోన్‌లోనూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నపుడూ ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు నేరుగా కలవొచ్చని కలెక్టర్ వివరించారు.

కూటమి రాగానే భూ చట్టం రద్దు

» బెజవాడ బార్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని హామీ

విజయవాడ లీగల్, మే 8 : "జగన్ తెచ్చిన నల్లచట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. దానికి వ్యతిరేకంగా న్యాయవాదులు చేసిన న్యాయపోరాటం ప్రజల్లో అవగాహన పెంచింది. వారిని చైతన్యవంతుల్ని చేసింది. న్యాయవాదుల కష్టానికి త్వరలోనే ఫలితం రాబోతుంది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు ఆ చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకం చేస్తారు." అని కూటమి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) హామీ ఇచ్చారు.

బెజవాడ బార్ అసోసియేషన్‌లో బుధవారం కూటమి తూర్పు, సెంట్రల్ అభ్యర్థులు గద్దె రామ్మోహన్, బొండా ఉమాలతో కలిసి ఆయన న్యాయవాదులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బెజవాడ బార్ అసోసియేషన్‌కు ఏ సమస్య వచ్చినా తామంతా అందుబాటులో ఉంటామని న్యాయవాదులు తమ వద్దకు రానవసరం లేదని, తామే వస్తామని మాట ఇచ్చారు.

అమరావతి, పోలవరం నిర్మాణాలు పూర్తి చేయడం చంద్రబాబుతోనే సాధ్యమని గద్దె రామ్మోహన్, బొండా ఉమా అన్నారు. కూటమికి మద్దతివ్వాలని న్యాయవాదులను కోరారు. బార్ అధ్యక్షుడు కొత్త చంద్రమౌళి, కార్యదర్శి అరిగల శివరాంప్రసాద్(రాజా), గండూరి రామశర్మ, కలతోటి క్రాంతి కుమార్, ఎస్.రాజ్యలక్ష్మి, చెన్నుపాటి ఉషారాణి, గడ్డం రాజేశ్వరరావు పాల్గొన్నారు.

భారీగా మద్యం స్వాధీనం



నందిగామ, మే 8: నందిగామ ఎక్సైజ్ అధికారులు జరిపిన దాడుల్లో రెండ వందల కేసుల మద్యం బాటిళ్ల పట్టుబడ్డాయి. బుధవారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు పట్టణంలోని పాతబస్టాండ్‌లో నిర్మాణంలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌పై దాడి చేశారు. ఈ దాడిలో రెండు వందల కేసులు 9600 క్వార్టర్ బాటిళ్ల పట్టుబడ్డాయి. పట్టణానికి చెందిన తాళూరి అనుదీప్‌తో పాటు భవన యజమాని సయ్యద్ ఖాజాపై కేసు నమోదు చేశారు.

గంపలగూడెంలో 548 బాటిళ్లు..

తిరువూరు : స్థానిక ఎస్ఈబి సిబ్బంది గంపలగూడెం మండలంలో బుధవారం దాడులు నిర్వహించి, 548 తెలంగాణ మద్యం బాటిళ్లు, ముగ్గురిని అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం, గంపలగూడెం మండలంలో వేల్పుల ప్రేమ్‌కుమార్ నుంచి 288 మద్యం బాటిళ్లు, పంది సాంబశివరావు నుంచి 213 మద్యం సీసాలు, యసారపు నాగమణి నుంచి 47 తెలంగాణ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని, నిందితుల్ని కోర్టుకు హాజరు



పర్చినట్లు సీఐ వివరించారు. దాడుల్లో ఎస్ఈబి ఎస్సైలు రఘు, జగ్గరావు, బిఎంపీపీ ఎస్సైలు కెఎండీ ఆరీఫ్, డీటీఎఫ్ విజయవాడ ఎస్సై మస్తానయ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గయ్యపేట రూరల్ : తెలంగాణా నుంచి ఆటోలో తీసుకువస్తున్న రూ. 28 వేల విలువ చేసే మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఈబీ సీఐ మణికంఠరెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన తనిఖీలలో కోదాడ నుంచి షేర్‌మహ్మద్‌పేటకు ఆటోలో మద్యం తీసుకువస్తున్న పగడిపర్తి రామును రామచంద్రునిపేట గ్రామంలో అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. 300 మద్యం సీసాలు, ఆటోను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



కాంగ్రెస్ నేత ఎల్లయ్య హత్య కేసులో.. కీలక మలుపు

» జగ్గయ్యపేట వద్ద బండిపాలెం ఫారెస్టులో సగం కాలి లభ్యమైన శవం

» కూలీలు, పశువుల కాపరులు చూసి వీఆర్వోకు సమాచారం

» ఎల్లయ్యదేనని పోలీసులకు తెలిపిన బంధువులు



బండిపాలెం వద్ద ఫారెస్టులో కప్పి పెట్టిన ప్రదేశం, సగం కాలిన ఎల్లయ్య మృతదేహం

తెలంగాణా సీఎం రేవంత్‌తో ఎల్లయ్య (ఫైల్)

జగ్గయ్యపేట, మే 8 : రెండు తెలుగు రాష్ట్రాల పోలీసులను ముప్పతిప్పలు పెట్టిన తెలంగాణా రాష్ట్రం సూర్యాపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే ఎల్లయ్య (58) హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని బండిపాలెం ఫారెస్టు ప్రాంతంలో బుధవారం జగ్గయ్యపేట పోలీసులు ఎల్లయ్య మృతదేహాన్ని సగం కాలి, చిక్కి శల్యమైన స్థితిలో గుర్తించారు. మంగళవారం బండిపాలెం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు, పశువుల కాపరులు ఫారెస్టులో ఏదో శవం దుర్వాసన వస్తున్నదని గ్రామపెద్దలకు చెప్పటంతో వీఆర్వో బాబూరావు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బుధవారం ఉదయం జగ్గయ్యపేట సీఐ జానకీరాం సిబ్బందితో కలిసి వెళ్లి ఆ ప్రాంతంలో తవ్వించగా సగం కాలి, చిక్కి శల్యమై గుర్తించలేని స్థితిలో ఉన్న శవం బయటపడింది. సూర్యాపేటలో ఉన్న ఎల్లయ్య కుటుంబసభ్యులు, బంధువులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఎల్లయ్య దేనని గుర్తించారు. ఎల్లయ్య మృతదేహానికి అక్కడే రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించగా, జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రి వైద్యులతో పోస్ట్‌మార్టమ్ నిర్వహించారు.

గత ఏప్రిల్ 18న సూర్యాపేట నుంచి అపర్ణ, శ్రీనివాస్ అనే దంపతుల పంచాయితీకి వచ్చి కనిపించకుండా పోయినట్టు ఎల్లయ్య సోదరుడు సతీష్ జగ్గయ్యపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా అదృశ్యం కేసు నమోదు చేశారు. అప్పటికే ఎల్లయ్యపై పలు హత్యకేసులతో పాటు 18 కేసులు ఉండటంతో ఆయన ప్రత్యర్థులు ప్రతీకారం తీర్చుకుని ఉంటారని పోలీసులు భావించారు. ఎల్లయ్య తనతోపాటు పంచాయితీకి కోదాడకు చెందిన మొగిలిచర్ల అంజయ్య అనే స్నేహితుడిని తీసుకుని రావటంతో అదృశ్యం వ్యవహారం బట్టబయలైంది. శ్రీనివాస్ డబ్బులు ఇస్తానని ఎల్లయ్యను తీసుకెళ్లటం, అపర్ణ వాష్‌రూంకి వెళ్లాలని చెప్పి కనిపించకుండా పోవటం, ఆ తర్వాత శ్రీనివాస్, అపర్ణ, ఎల్లయ్యల మొబైల్స్ స్విచ్ఛాఫ్ కావటంతో అంజయ్యకు అనుమానం వచ్చి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా జగ్గయ్యపేట, సూర్యాపేట పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. అంజయ్య ఇచ్చిన సమాచారంతో జగ్గయ్యపేటలో రైల్వే స్టేషన్‌రోడ్డులో ఒక ఇల్లు ఎల్లయ్య హత్యకు ఉపయోగించినట్టు పోలీసులు గుర్తించారు. ఎల్లయ్యను నమ్మకంగా తీసుకెళ్లి కళ్లలో కారం చల్లి రాడ్‌తో కొట్టి హత్య చేసినట్టుగా పోలీసులకు సాక్ష్యాధారాలు లభించా యి. ఎల్లయ్య శవం దొరక్కపోవటం నిందితులు కొత్త సిమ్‌లు, ఫోన్‌లు ఉపయోగించి మాట్లాడి, అనంతరం వాటిని ఆపేయటంతో రెండు రాష్ట్రాల పోలీసులకు ఎల్లయ్య కేసు సవాల్‌గా మారింది. రెండు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా 9 బృందాలుగా ఏర్పడి నిందితులు, ఎల్లయ్య శవం కోసం గాలించారు. జగ్గయ్యపేటలో కృష్ణా పరివాహక ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో డ్రోన్ కెమెరాలతో కూడా అన్వేషణ చేసినా ఫలితం లేకపోయింది. గత నెల 25న జగ్గయ్యపేట జాతీయ రహదారిపై కొణకంచి ఎల్లయ్య సూర్యాపేట నుంచి వేసుకుని వచ్చిన టీఎస్. 29 బి 9495 నెంబరు కారు కొణకంచి క్రాస్ రోడ్డు వద్ద ఒక కర్మాగారం వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 2న హైదరాబాద్‌కు చెందిన మాజీ నక్సలైట్ తాడూరి శ్రీకాంతాచారి (35)ను జగ్గయ్యపేటలో అరెస్టు చూపించారు.

పోలీసులను తప్పుదోవ పట్టించేలా..

రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో వచ్చిన వివాదాల్లో తనను చంపేస్తానని ఎల్లయ్య బెదిరించటంతో అన్నంత పనిచేసే పట్టుదల ఉన్న ఎల్లయ్యను అడ్డు తొలగించుకోవాలని హత్య చేసినట్టు ప్రధాన నిందితుడు శ్రీకాంతాచారి పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నాడు. నల్గొండకు చెందిన అతడికి ఎల్లయ్యకు అనేక వివాదాలు వచ్చినట్టు చెప్పారు. జగ్గయ్యపేటలో హత్య చేసి ఎల్లయ్య శవాన్ని చేపలు పార్సిల్ చేసే బాక్సులో వేసి చిల్లకల్లు వద్ద టోల్‌గేట్ తగలకుండా మరో మార్గంలో తరలించి వైజాగ్‌కు వెళ్లే వాహనంలో పంపించేశామని, అక్కడ తన మనిషి సముద్రంలో కలిపేశారని పోలీసులను తప్పుదోవ పట్టించారు. హత్యలో తనతోపాటు వచ్చిన ఖమ్మం జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు ఉన్నారని పేర్కొన్నట్టు పోలీసులు చెప్పారు. హతుడు శవం దొరకకుండా చేస్తే ఈ కేసులో సులువుగా తప్పించుకోవచ్చన ఆలోచనతో పోలీసులను ఉద్దేశ్యపూరకంగా తప్పుదోవ పట్టించారు. అతనితో పాటు హత్యలో పాల్గొన్నట్టు అనుమానిస్తున్న వ్యక్తి ఇచ్చిన సమాచారం, బండిపాలెం గ్రామస్థుల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేయటంతో ఎల్లయ్య మృతదేహం బయటపడింది. 20 రోజులు రెండు రాష్ట్రాల పోలీసులకు కంటికి కునుకు లేకుండా చేసిన ఎల్లయ్య హత్యకేసులో మిస్టరీ వీడినట్టు అయింది. ఎల్లయ్య భౌతికకాయాన్ని బంధువులు గుర్తించటంతో పోలీ సులు ఊపిరి పీల్చుకున్నారు. హత్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉన్న వ్యక్తుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. జగ్గయ్యపేట సీఐ జయరాం మా ట్లాడుతు త్వరలో కేసులో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకుంటామని చెప్పారు.



ఇసుక లారీ.. జీసీకేసీ పేరుతో వేబిల్లు(ఇన్‌సెట్)

చెలరేగిపోతున్న ఇసుకాసురులు!

కంచికచర్ల, మే 8 : అధికారులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉండగా, అక్రమార్కులు ఇసుక దందాకు పాల్పడుతున్నారు. కంచికచర్ల మండలం మున్నలూరు రీచ్ పరిధిలో కృష్ణానదిలో యంత్రాలతో ఇసుక తవ్వేస్తున్నారు. ఇటీవల పోలీస్, రెవెన్యూ అధికారులు మున్నలూరు రీచ్‌లోకి వెళ్లకుండా రోడ్డుకు గండి కొట్టిన సంగతి విదితమే. మూడు రోజులు మిన్నకుండిన అక్రమార్కులు సిండికేట్‌గా ఏర్పడి ఇసుక దోపిడీ ప్రారంభించారు. అధికారులు ఎన్నికల విధుల్లో ఉండటంతో అక్రమార్కులు బరితెగిస్తూ నిర్భయంగా ఇసుక తవ్వి, లారీలకు లోడ్‌చేసి పంపుతున్నారు. దీనికి చెల్లుబాటుకాని 'జీసీకేసీ ప్రాజెక్టు అండ్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్' వేబిల్లులు ఇస్తుండటం గమనార్హం. మంగళవారం రీచ్‌లో జోరుగా తవ్వకాలు జరుగుతుండటంతో స్థానికులు నెంబర్ 100కు ఫిర్యాదు చేశారు. పోలీసులు రాకను గమనించిన అక్రమార్కులు యంత్రాలను సమీపంలో లంక భూములకు తరలించగా రెండు లారీలను పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చారు.

ఎ.కొండూరులో కిడ్నీ మరణం



ఎ.కొండూరు, మే 8 : ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి మరణమృదంగం మోగిస్తున్నది. కిడ్నీ వ్యాధి బాధితులు ఒక్కొక్కరుగా మృతి చెందుతున్నారు. మత్రియా తండాకు చెందిన కేశావతు సోమ్లా (55) కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక స్థోమత లేక అప్పులు చేసి వైద్యం చేయించుకున్నాడు. వ్యాధి తీవ్రతతో బుధవారం సోమ్లా మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని తిరువూరు కూటమి అభ్యర్థి శ్రీనివాసరావు భార్య మాధవి పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, డేవిడ్‌రాజ్, గోపిరాజు పాల్గొన్నారు.

ఏపీ ఈసెట్‌కు 36,369 మంది హాజరు

అనంతపురం సెంట్రల్, మే 8 : బీటెక్ ద్వితీయ సంవత్సరం ప్రవేశాల కోసం పాలిటెక్నికల్ డిప్లొమా విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ఏపీ ఈసెట్-2024 పరీక్షలకు 36,369 మంది హాజరయ్యారని సెట్ నిర్వాహక కమిటీ చైర్మన్, అనంతపురం జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, కన్వీనర్ భానుమూర్తి తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 37,767 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని, 96.30 శాతం మంది హాజరయ్యారని తెలిపారు.

తలసేమియా రోగులకు నాణ్యమైన వైద్యం

» అధికారులకు ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశం

అమరావతి, మే 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా రోగులకు అందించాల్సిన సేవలపై సమగ్ర విధానాన్ని తయారు చేయాలని ఆరోగ్యశాఖ కమిషనర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబులు తలసేమియా, హిమోఫీలియా తదితర అంశాలపై మంగళగిరిలోని ఏపీఐఐసీ టవర్స్‌లోని బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఈఐసీ సెంటర్లల్లో తలసేమియా రోగులు పూర్తి వివరాల్ని అందజేయాలని ఆయన సూచించారు. అలాగే తలసేమియా పింఛన్లు తీసుకుంటున్న రోగుల వివరాల్ని కూడా అందజేయాలని, వారికి నాణ్యమైన వైద్య సేవలు నోడలాఫీసర్ డాక్టర్ సుజాతను ఆదేశించారు. వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 13 ఐపీహెచ్ఎల్‌ల ఏర్పాటుకు సంబంధించి సివిల్, ఎలక్ట్రికల్ పనుల్ని నెలాఖరుకల్లా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోవాలన్నారు. వీటిలో నిర్దేశిత 120 టెస్టుల్ని చేసేలా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు.

పాలిసెట్ ఫలితాల్లో సాలిపేట విద్యార్థికి రాష్ట్రస్థాయిలో 195వ ర్యాంకు

చల్లపల్లి, మే 8 : పాలిటెక్నిక్ పరీక్షా ఫలితాల్లో చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు శివరామదుర్గాపురం(సాలిపేట) విద్యార్థి కుమ్మరగుంట విక్రాంత్ రాష్ట్రస్థాయిలో 195వ ర్యాంకు సాధించాడు. సాధారణ ఆటోడ్రైవర్ కుమారుడైన విక్రాంత్ కోచింగ్‌లు తీసుకోకుండా ఉత్తమ ప్రతిభను కనబరిచాడు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలన్నదే తన లక్ష్యమని తెలిపాడు. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థికి పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియను పరిశీలించాలి

కంకిపాడు, మే 8 : సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియను కమిటీ సభ్యులు పరిశీలించాలని, ఎన్నికల్లో గెలుపు బూత్ ఏజెంట్ల పనితీరుపైనే ఆధారపడి ఉందని టీడీపీ సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. కంకిపాడు పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ గొంది శివరామకృష్ణతో కలిసి బూత్ కమిటీ సభ్యుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయ కులు పులి శ్రీనివాసరావు, కొండా నాగేశ్వరరావు, చలవాది రాజా, వణుకూరు విక్రం, ఏనుగ జయప్రకాష్, జన సేననాయకులు బండి సాంబశివరావు, బాయిన నాగరాజు, సుంకర శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే

గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ముద్దరబోయిన

హనుమాన్‌జంక్షన్/ గనవరం, మే 8 : గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే సాధ్యమని గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం బాపులపాడులో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, గన్నవరం అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బందరుపోర్టు అభివృద్ధికి వల్లభనేని బాలశౌరిని, గన్నవరం నియోజకవర్గ అభివద్ధితో పాటు మల్లవల్లి పారిశ్రామికవాడ పురోగతి చెందడానికి యార్లగడ్డ వెంకట్రావు గెలుపు అవసరం అన్నారు. సుంకర సుభాష్‌చంద్రబోస్, నూలు నరసింహారావు, చలమలశెట్టి రమేష్‌బాబు ఉన్నారు.

గన్నవరం మండలంలోని చనుపల్లివారిగూడెం, మాదలవారిగూడెంలో బుధవారం రాత్రి కూటమి అభ్యర్థులు యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ, గత ఐదేళ్లలో జాతీయ స్థాయిలో అభివృద్ధి అనేది లేని రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. కేంద్రం నుంచి విడుదలైన 14,15వ ఆర్థిక సంఘం నిధులను సైతం దారి మళ్లించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని కాలరాసిందన్నారు. పంచాయతీ లకు పూర్వ వైభవం రావాలంటే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీకి వెళ్లాలన్నారు. అందుకు ప్రజలంతా సైకిల్, గాజు గ్లాసు గుర్తులపై ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, రామినీడు బసవపూర్ణయ్య, పిన్నిబోయిన సీతారామయ్య, కూచిపూడి సుబ్బయ్య, నల్లజర్ల బెంజెమిన్, పిన్నిబోయిన తిరుపతిరావు, తుల్లిమిల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


బాపులపాడులో ప్రచారం నిర్వహిస్తున్న వల్లభనేని బాలశౌరి, యార్లగడ్డ వెంకట్రావు

నియోజకవర్గ అభివృద్ధి యార్లగడ్డతోనే

హనుమాన్‌జంక్షన్‌రూరల్: అరాచకపాలన అంత మొంది అభివృద్ధితో పాటు పేదలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందాలంటే టీడీపీ కూటమికి ఓటు వేయాలని టీడీపీ గ్రామ నాయకుడు కొండ పావులూరి నాని అన్నారు. ఓగిరాలలో బుధవారం టీడీపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారంలో భాగంగా టీడీపీ మహిళలు బొట్టుపెట్టి ఓటు అభ్యర్థించారు. సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలికసదుపాయాల కల్పనకు టీడీపీ కూటమికి మద్దతు పలకాలని కోరారు. గాజుగ్లాసు, సైకిల్ గర్తుకు ఓటువేయాలని కోరారు. ప్రచారంలో పండమ్మ, నళిని, రాధిక, పార్వతి, కృష్ణవేణి, అన్నమ్మ, భవాని, రత్న పాల్గొన్నారు.

మోడల్ ఈవీఎంలతో వేలేరులో ప్రచారం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు సకాలంలో అందాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే సాధ్యమని టీడీపీ, జనసేన నాయకులు వివరించారు. వేలేరులో తెలుగురైతు రాష్ట్ర నాయకుడు వేములపల్లి శ్రీనివాసరావు, జనసేన మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమీర్‌నాయక్ బుధవారం మోడల్ ఈవీఎంలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మోడల్ ఈవీఎంలలో బందరు పార్లమెంటు అభ్యర్థికి గాజుగ్లాసు గుర్తు, గన్నవరం అసెంబ్లీ నియో జకవర్గ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు ఓటు ఎలా వేయాలో సోదాహరణంగా చూపించారు. ఈ కార్యక్రమంలో అవిర్నేని భవానీ శంకర్, సుబ్బారావు, బాణావతుల స్వామి, రామారావు, విజయరాజు, రవీంద్ర, సుధీర్, భూక్యా కృష్ణ, గౌస్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే పారిశ్రామిక ప్రగతి

ఉంగుటూరు: వైసీపీ పాలనలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించడంతో పాటు నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం చంద్రబాబుతోనే సాధ్యమని, పారిశ్రామిక ప్రగతిపై పూర్తి విజనరీ కలిగిన ఆయన్ని సీఎంగా గెలిపించడం ద్వారా యువత ఉజ్వల భవితకు భరోసా వుంటుందని గన్నవరం కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్ అన్నారు. వెంకట్రావును గెలిపించాలని కోరుతూ, లంకపల్లి, ఓంద్రంపాడులో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కైలే సర్వేశ్వరరావు, రంగారావు, ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, ఆళ్ల హనోక్, శ్రీమన్నా రాయణ, వాసు, దోనేపూడి వెంకటేశ్వరరావు, రాంబాబు, రమేష్ జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


వేలేరులో ఈవీఎంలతో ప్రచారం



కంకిపాడు, పెనమలూరు నుంచి తరలివెళ్తున్న కూటమి నాయకులు

రాష్ట్రంలో కూటమికి అధికారం ఖాయం

కంకిపాడు, మే 8 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో రావడం ఖాయమని టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. విజయవాడలో బుధవారం జరిగిన భారీ రోడ్ షోకు కంకిపాడు నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీకి చెందిన నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీనివాసరావు, బొప్పూడి శివరామకృష్ణ, కొండా నాగేశ్వరరావు, దొప్పలపూడి నాగేశ్వరరావు, నాంచారయ్య, గోగినేని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. తెలుగు యువత, జిల్లా చిరంజీవి అభిమానుల సంఘం ఉపాధ్యక్షు డు ఏనుగు జయప్రకాష్ ఆధ్వర్యంలో కంకిపాడు నుంచి భారీగా నరేంద్రమోదీ రోడ్ షోకు చిరంజీవి అభిమానులు తరలివెళ్లారు. **పెనమలూరు :** విజయవాడ ఎంజీ రోడ్డులో ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు జరిగిన భారీ రోడ్‌షోకు పెనమలూరు మండలం పెనమలూరు, పెదపులిపాక, కానూరు, తాడిగడప, యనమలకుదురు తదితర గ్రామాల నుంచి వేల సంఖ్యలో టీడీపీ కూటమి కార్యకర్తలు బుధవారం తరలివెళ్లారు. కార్యకర్తలకు పెనమలూరులో మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, పెదపులిపాకలో టీడీపీ గ్రామాధ్యక్షుడు మునునూరి శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ తెలుగుయువత అధ్యక్షుడు పోలవరపు కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు గుజ్జర్లపూడి బాబూరావు, మునునూరి శ్రీధర్, మునునూరు నిర్మల్‌లు జెండాలు ఊపి రోడ్‌షోకు సాగనంపారు.

ప్రధాని మోదీకి ఘనస్వాగతం

గన్నవరం, మే 8 : భారత ప్రధాని నరేంద్ర మోదీకి గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. బుధవారం తిరుపతి నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి విచ్చేశారు. ప్రధానికి మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, పలువురు బీజేపీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ రోడ్‌షోకు వెళ్లారు. తిరిగి రాత్రి 8.33కు విమానాశ్రయంకు చేరుకుని ప్రత్యేక విమానంలో 8.46కు ఢిల్లీ వెళ్లారు. ప్రధాని రాకను పురస్కరించుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

హనుమాన్‌జంక్షన్, మే 8 : పవన్ కల్యాణ్ బహిరంగ సభ నేపథ్యంలో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పవన్ కల్యాణ్ బహిరంగ సభకు హాజరైన జనసేనాని కార్యకర్తలు అత్యుత్సాహంతో ద్విచక్రవాహనాలను నడిపి రంగన్నగూడెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వెనిగళ్ల శ్రీనివాసరావు(56)ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావును ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను గన్నవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఫోన్‌లో పరామర్శించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీ సమీపంలో సభాస్థలి నుంచి కానుమోలు గ్రామానికి చెందిన రొంటి శివన్నారాయణ, చొప్ప సన్యాసిరావు ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా ఎదురుగా మరో ద్విచక్ర వాహనం ఢీ కొంది. ప్రమాదంలో ఇద్దరూ గాయపడ్డారు.

పోస్టల్ బ్యాలెట్ 64.85 శాతం

గన్నవరం, మే 8 : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 227 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ గీతాంజలి శర్మ తెలిపారు. బుధవారం 350 మంది ఓటర్లకు గాను 227 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, 64.85శాతం పోలైనట్లు తెలిపారు. మొత్తం 2036 పోస్టల్ బ్యాలెట్లలో గత ఐదు రోజులకు కలిపి 1540 మంది వినియోగించుకోగా మిగిలిన వారు గురువారం తమ ఓటు హక్కును విని యోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

కూటమితోనే సర్వతోముఖాభివృద్ధి


తాడిగడప ఎన్నికల ప్రచారంలోఅనుమోలు

పెనమలూరు, మే 8 : టీడీపీ కూటమి మేనిఫెస్టోతో రాష్ట్రంలోని అన్ని వర్గాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తాయని టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు అన్నారు. బుధవారం తాడగడప కార్మికనగర్ కట్ట2 ప్రాంతంలో జరిగిన ప్రచారయాత్రలో వైసీపీ హయాంలో ప్రజలు ఏవిధంగా ఇబ్బందులు పడిందీ, మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మంచినేని పరమేష్, మన్నె రాజబాబు, తుమ్మల రాంకుమార్, అబ్రహం, వణుకూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి జనసేనలోకి..


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అజయ్‌బాబు

ఉయ్యూరు, మే 8 : ముదునూరులో వైసీపీ శ్రేణులు పార్టీకి గుడ్‌బై చెప్పి జనసేన, టీడీపీ కూటమిలో చేరుతున్నాయి. జొన్న శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం పలువురు జనసేనలో చేరారు. పార్టీ నాయకుడు దాకరపు అజయ్‌బాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు పాలడుగు సత్యనారాయణ మాట్లాడుతూ, వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదని, కూటమితో రాష్ట్రం గాడిన పడుతుందన్న నమ్మకంతో పలువురు ఆ పార్టీ వీడి టీడీపీ, జనసేనలో చేరుతున్నారన్నారు. మాజీ సర్పంచ్ మొవ్వ జ్ఞానశేఖర్, పల్లపోతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటు వేయండి.. కంటి పరీక్ష చేయించుకోండి..


ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న శంకర నేత్రాలయ సిబ్బంది

ఉయ్యూరు, మే 8 : సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నవారు వైద్యశాలలో ఉచితంగా కంటి పరీక్ష చేయించుకోవచ్చని సమత శంకర నేత్ర చికిత్సాలయ మేనేజింగ్ డైరెక్టర్ నాదెళ్ల స్వాతి తెలిపారు. ఎన్నికల సంఘం పిలుపుమేర ఓటుహక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు వైద్యశాల సామాజిక సేవలో భాగంగా ఓటుహక్కు వినియోగించుకున్నవారికి కంటి వైద్య ఉచిత కన్సల్టేషన్‌కు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం వైద్యశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు వినియోగించుకున్న వారు వేలిపై సిరాగుర్తు చూపించి ఈ నెల 30 వరకు ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జాన్‌బాషా, శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పోలింగ్ విధులు నిర్వహించాలి

కలెక్టర్ డీకే బాలాజీ

ఉంగుటూరు, మే 8 : పోలింగ్ విధులను బాధ్య తాయుతంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియ విజ యవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ పీఓలు, ఏపీఓలకు సూచించారు. మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 71-గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నియమావళి, విధులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ పోలింగ్ నిర్వహణలో పీఓలు, ఏపీఓలు తెలుసుకోవాల్సిన ముఖ్యాంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ, విధుల పట్ల ఎన్నికల సిబ్బంది అవగాహన పెంచుకోవటం ద్వారా పోలింగ్ ప్రక్రియను సులభంగా నిర్వహించవచ్చన్నారు. ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలని, తద్వారా ఎన్నికల నిబంధనలపట్ల అవగాహన కలిగి పోలింగ్ ప్రక్రియలో పొరపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్‌కు సకాలంలో చేరుకోవాలన్నారు. అనవసర కారణాలతో విధుల నుంచి మినహాయింపులు కోరవద్దని, సహేతుకమైన కారణం వుంటే మినహాయింపు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, గన్నవరం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ గీతాంజలి శర్మ, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల తహసీల్దార్లు ఎన్.ఎస్.పవన్ కుమార్, జేవీ సుబ్బారావు, ఏ.శ్రీనివాసరావు, కె.జాహ్నవి, సెక్టోరియల్ ఆఫీసర్లు ఎం.అమీర్‌బాషా, ఎం.సురేష్, వీవీఎస్ఆర్ఎస్ హరీష్‌కుమార్, జె.సాంబశివరావు, రిసోర్స్‌పర్సన్లు, రెవెన్యూ సిబ్బంది, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.


పోలింగ్ నిర్వహణ ప్రక్రియపై పీఓలు, ఏపీఓలకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

జోగివి దిగజారుడు రాజకీయాలు

కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్

కంకిపాడు, మే 8 : జోగి దిగజారుడు రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని పెనమలూరు నియోజక వర్గ కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ అన్నారు. పెన మలూరు మండలంలోని గోసాల, గంగూరు, కంకి పాడు మండలంలోని ఈడుపుగల్లు కాలువకట్ట, పునాదిపాడులో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెనమలూరు నియోజక వర్గంలో వైసీపీ అభ్యర్థిగా వచ్చిన జోగి రమేష్, ఆయన కుమారులు నియో జకవర్గంలో రౌడీ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జోగికి పెనమలూరు నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. గంగూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్యారీల దీప్, ఇర్ఫాన్, అబ్దుల్ సలాం, దేవినేని రాజా, కోయా ఆనంద్, అనుమోలు ప్రభాకర్, సెంగెపు రంగారావు, వెలగపూడి శంకర బాబు, కుర్రా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. గోసాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాబు సుబాని, ఆంజనేయులు, కోనేరు సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు. పునాదిపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సుదిమళ్ల రవీంద్ర, కాసరనేని కరుణ, మద్దాలి రామచంద్రరావు, అనుమోలు శ్రీను, జంపన వెంకటేశ్వరరావు, ముసుబోయిన బాబు, కవిరి సంజీవ్, నాగరాజు, వెంకటేశ్వరరావు, మద్దాలి సాయిబాబు, వేముల అంకారావు, కర్రా కిషోర్, రాజేష్, రవి, వేముల వెంకట్, చిన్న గోపి, బాబి తదితరులు పాల్గొన్నారు.


పునాదిపాడు ఎన్నికల ప్రచారంలో బోడె ప్రసాద్

పునాదిపాడు బీసీ కాలనీలో మహిళలు బోడె ప్రసాద్‌కు ఘనస్వాగతం పలికారు.

సూపర్‌సిక్స్ పథకాలతో ఎంతో మేలు

ఉయ్యూరు : చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లో పేదలకు ఎంతో మేలు కలుగు తుందని బోడె వెంకట్రామ్ అన్నారు. కూటమి పెన మలూరు అసెంబ్లీ, మచిలీపట్నం పార్లమెంట్ అభ్య ర్థులు బోడె ప్రసాద్, వల్లభనేని బాలశౌరికి మద్దతు గా బుధవారం ఉయ్యూరు 5, 16వ వార్డుల్లో పర్యటించి సైకిల్, గాజుగ్లాసు గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు జంపాన పూర్ణచంద్రరావు, వాసు, గుర్నాధరావు, రాజులపాటి ఫణి, చలపాటి శ్రీను, సుబ్బారావు, సంతోశ్ పాల్గొన్నారు.

పెదఓగిరాలలో పార్టీ నాయకులు బత్తుల కామేశ్వరరావు, బండి కృష్ణబాబు, నాగేశ్వరరావు, జల్లె కోటేశ్వరరావు కూటమి అభ్యర్థులకు మద్దతుగా పెదఓగిరాల ఎస్సీకాలనీలో ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలకు జరిగిన అన్యాయాలు, వారిపై జరిగిన దాడులు, అరాచకాలు వివరించి కూటమి అభ్యర్థులైన బోడె ప్రసాద్, బాలశౌరికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.


ఉయ్యూరులో ఎన్నికల ప్రచారం

వ్యానును ఢీ కొన్న ఆటో

ఎనిమిది మందికి తీవ్ర గాయాలు

ఏలూరు క్రైం, మే 8 : తాపీపనుల కోసం తమ గ్రామాల నుంచి వేరే గ్రామానికి ఆటోలో వెళ్తుండగా ఏలూరు జిల్లా కేంద్రం ఏలూరు సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న వ్యానును అతి వేగంగా కూలీలతో వస్తున్న ఆటో ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఎనిమిది తీవ్ర గాయాల పాలయ్యారు. బాపులపాడు మండలం దంట గుంట్ల గ్రామానికి చెందిన ఆకుల దుర్గా ప్రసాద్, దెందులూరు మండలం సీతంపేటలో తాపీ పనులు చేస్తున్నాడు. అతను 14 మంది కూలీలను రోజూ ఆటోలో తీసుకువెళ్లి తీసుకొస్తున్నాడు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం హనుమాన్‌జంక్షన్ నుంచి ఆటోలో కూలీలు బయలుదేరి వెళ్తున్నారు. ఏడు గంటల సమయంలో ఏలూరు సమీపంలోని మెయిన్ బైపాస్‌పై ఆగి ఉన్న వ్యానును ఆటో ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ హనుమాన్ జంక్షన్‌కు చెందిన గిడుగు శివకృష్ణ, తాపీ మేస్త్రీ దుర్గా ప్రసాద్, వసంతవాడకు చెందిన వెంకటేశ్వరరావు, అప్పలనాయుడు, జీవన్‌కుమార్, సుధ, గాడి కృష్ణ, హనుమాన్ జంక్షన్‌కు చెందిన శ్రీనులకు తీవ్రగాయాలయ్యాయి. ఏలూరు 108 అంబులెన్సు సిబ్బంది హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ రిఫర్ చేశారు. ఆటోలో ఉన్న మిగిలిన ఎనిమిది మంది స్వల్ప గాయాలపాలయ్యారు. ఈ ఘటపై ఏలూరు త్రీటౌన్ సీఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తున్నారు.


తీవ్రంగా గాయపడ్డ వై.శ్రీనివారావు


ఆగిఉన్న వ్యానును ఢీకొని బోల్తా పడ్డ ఆటో

జన కేతనం

8 గురువారం 9 మే 2024 ఆంధ్రజ్యోతి

రైతు నెత్తిన స్మార్ట్ పిడుగు



- తాత్కాలిక ఆర్థిక ప్రయోజనానికి సీఎం జగన్ అంగీకారం
- విద్యుత్ సవరణ చట్టం వస్తే రైతులే బిల్లులు చెల్లించాలి
- అలా చెల్లించాల్సి వస్తే వ్యవసాయాన్ని వదులుకోవాల్సిందే
- తోట్లవల్లూరు మండలంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

దేశంలో ఎక్కడా లేని స్మార్ట్ మీటర్లు ఏపీ రైతులపైనే ప్రయోగం

తోట్లవల్లూరు, మే 8: తమది రైతు ప్రభుత్వమని చెప్పుకునే సీఎం జగన్ రైతుల నెత్తిన స్మార్ట్ మీటర్ల పిడుగు వేశారు. దేశంలో ఏ రాష్ట్రం సాహసించని విధంగా, చివరకు పక్క రాష్ట్రం తెలంగాణలో సైతం తనపీక తెగిపడినా స్మార్ట్ మీటర్లకు అంగీకరించేదిలేదని నాటి సీఎం కేసీఆర్ తెగేసి కేంద్రానికి చెప్పినప్పటికీ ఏపీలో మాత్రం తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాన్ని ఆశించి జగన్ ఈ స్మార్ట్ మీటర్లకు పచ్చజెండా ఊపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సైతం అక్కడ సీఎంలు ఈ స్మార్ట్ మీటర్లను అంగీకరించలేదు. రాష్ట్రంలో ప్రథమంగా శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు జరిగింది. అక్కడ ఒక్కో మోటారుకు నెలకు రూ.3 నుంచి



రూ.4వేల వరకు బిల్లులు వస్తున్నాయని రైతు సంఘాలు రాష్ట్రమంతా కోడై కూశాయి. ఉచిత విద్యుత్ పథకం ఉండటంతో ఆ బిల్లులను ప్రస్తుతం ప్రభుత్వమే చెల్లిస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పాలకులు చెప్పుకొచ్చారు. దాంతో ఈ మీటర్లతో ఇబ్బంది లేదన్న అభిప్రాయానికి రైతులు రావటంతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

మండలంలో 5,200 స్మార్ట్ మీటర్లు

కృష్ణాజిల్లాలోని తోట్లవల్లూరు మండలంలోనే అధికంగా వ్యవసాయ మోటార్లున్నాయి. దీంతో మండలానికి 5,200 స్మార్ట్ మీటర్లు వచ్చాయి. ముందుగా ఎలాంటి ప్రచారం లేకుండా పాములలంకలో వైసీపీకి చెందిన నేత పొలంలో స్మార్ట్ మీటర్లు బిగించారు. ఎవరూ వ్యతిరేకించకపోవటంతో లంకల్లో వెయ్యి మోటార్లకు స్మార్ట్ మీటర్లను స్వేచ్ఛగా బిగించారు. ఎన్నికలు రావటంతో స్మార్ట్ మీటర్ల బిగించే ప్రక్రియకు విరామం ఇచ్చినట్టు తెలిసింది.

భవిష్యత్తులో రైతులే బిల్లులు చెల్లించే ప్రమాదం

ఈ స్మార్ట్ మీటర్లతో ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పు రైతులకు లేదు. ఎందుకంటే ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది. అయితే భవిష్యత్‌లో మాత్రం ఖచ్చితంగా బిల్లుల చెల్లింపు రైతులపైనే పడే ప్రమాదం ఉందని రైతు సంఘాల నేతలు అంటున్నారు. స్మార్ట్ మీటర్లు ప్రపంచబ్యాంకు షరతుల్లో భాగమని సీపీఎం నేతలు గుర్తు చేస్తున్నారు. అందుకే కేంద్రప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం 2023 తెచ్చిందని, అది అమలైతే విద్యుత్ సంస్థలన్నీ ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళతాయంటున్నారు. ప్రైవేటు కిందకు వెళితే ఉచిత విద్యుత్ పథకం ఉండదు. అప్పుడు రైతులు బిల్లులు చెల్లించే అవకాశం వస్తుందంటున్నారు. ఆ పరిస్థితి వస్తే ఇక వ్యవసాయం చేయటం దుర్లభమని, ఏడాదికి ఒక మోటారుకి రూ.60వేల వరకు బిల్లులు చెల్లించి ఏ రైతు వ్యవసాయం చేయలేరంటున్నారు. వంటగ్యాస్‌కి పూర్తిధర చెల్లిస్తే కేంద్రం మొదట్లో రూ.400 సబ్సిడీని వినియోగదారుడి అకౌంట్లో వేసేదని, నిదానంగా ఇపుడు రూ.15కు తగ్గించేసినా ఎవరూ ప్రశ్నించలేని పరిస్థితిని కల్పించారని, రేపు విద్యుత్ బిల్లుల విషయంలోనూ ఇదే జరుగుతుందని, లేకుంటే ఇంత ఖర్చుపెట్టి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగిస్తారని చెబుతున్నారు. ఈ పరిస్థితులను ఊహించే దేశంలో ఏ రాష్ట్రం స్మార్ట్ మీటర్లకు అంగీకరించకున్నా సీఎం జగన్ ఒప్పుకుని రైతుల నెత్తిపై పిడుగును పెట్టారని, అది బిల్లుల రూపంలో ఎప్పుడైనా పేలనుందని చెప్పవచ్చు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే కనుక ఉచిత విద్యుత్ పథకాన్ని స్మార్ట్ మీటర్లు, కేంద్రం కారణాన్ని చూపి ఎత్తేసే అవకాశం ఉంది.

ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకే రాష్ట్రం ఒప్పుకుంది

ఎం హరిబాబు, రాష్ట్ర కౌలురైతు సంఘం ప్రధాన కార్యదర్శి



స్మార్ట్ మీటర్లు వ్యవసాయరంగాన్ని పూర్తిగా దెబ్బతీయనున్నాయి. నిబంధనల ప్రకారం ఈ స్కీం పనిచేస్తే రైతులు పంటలను పండించలేరు. 2025కి వ్యవసాయరంగానికి సబ్సిడీలను కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎరువులపై సబ్సిడీలను తగ్గించేసింది. ఈ స్మార్ట్ మీటర్లలో సెల్‌ఫోన్‌లో లాగా పోస్ట్‌పెయిడ్ చిప్‌లాంటిది ఉంటుంది. డబ్బులుంటేనే మోటారు పనిచేస్తుంది లేకుంటే ఆగిపోతుంది. కేంద్రం చేతుల్లోకి వెళ్లటంతో మోటార్లు ఆగిపోతే ఏదైనా సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినా వీలుపడదు. ప్రతి రైతు ఎంత కరెంటు వాడుకుంటున్నాడో తెలుసుకునేందుకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పటం రైతులను మోసగించటమే. కరెంటు ఎంత ఖర్చవుతుందో తెలుసుకోవాలంటే సబ్‌స్టేషన్‌లో ఫీడర్ వద్ద ఒక స్మార్ట్ మీటర్ బిగిస్తే సరిపోతుంది. అదిచేయకుండా రాష్ట్రమంతా మీటర్లు బిగించటం పెద్దకుట్రలో భాగం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లకు అంగింకరించకపోయినా సీఎం జగన్ అత్యుత్సాహంతో ఒప్పుకున్నారు. ఉచిత విద్యుత్‌ను ఎత్తేయాలన్న ఆలోచనలో భాగంగానే జగన్ అంగీకరించినట్టు స్పష్టమవుతోంది. రైతులు బిల్లులు కట్టుకుంటే ప్రభుత్వం అకౌంట్లో డబ్బులు వేస్తాననంటోంది. కేంద్రం చేతుల్లోకి వెళ్లాక రాష్ట్రం ఏం చేయలేదు. అపుడు రైతులు బిల్లులు చెల్లించలేక వారికివారే వ్యవసాయాన్ని వదులుకుంటే ఆ భూములను అంబానీ, అదానీలకు అప్పగించే ప్రమాదం పొంచి ఉంది. ఏమైనా స్మార్ట్ మీటర్లు రైతులకు, వ్యవసాయరంగానికి పెనుప్రమాదమని చెప్పాలి.

బస్సు భారం

మాట తప్పిన వైసీపీ ప్రభుత్వం

అక్కుమహంతి రాజా, ఆర్టీసీ ప్రయాణికుల సంఘం నేత



ఎన్నికల ముందు 2019లో ఆర్టీసీ చార్జీలు పెంచబోమని వైసీపీ ప్రభుత్వం వాగ్దానం చేసింది. అధికారంలోకి వచ్చాక పెంచేసింది. దీంతో సామాన్య ప్రయాణికులపై అధిక భారం పడింది. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే బస్సులు కూడా తగ్గించేశారు. పాత బస్సులు కావడంతో బస్సులు వేగంగా వెళ్లడం లేదు. కొన్ని బస్సులైతే గుంతల్లో పడినప్పుడు ఆగిపోయే పరిస్థితి ఉంది.

రాష్ట్రంలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ బస్సుల చార్జీలు పూర్తిగా తగ్గించేస్తాం.. అంటూ ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పిన వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక బాదుడే.. బాదుడంటూ చార్జీలు తెగ బాదేస్తున్నాడు... - మచిలీపట్నం



- పెరిగిన ఆర్టీసీ చార్జీలతో సామాన్యుడికి చుక్కలు
- ఎన్నికల ముందు చెప్పిందొకటి.. తీరా అధికారంలోకి వచ్చాక చేసింది మరోటి ..

ఎన్నికల ముందు వైసీపీ నేతలు ఆర్టీసీ చార్జీలు పెంచమని కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక పెంచేశారు. కాలం చెల్లిన బస్సుల్లో మోకాలు లోతు గుంతల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడం ఒక సాహసమే. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల అవస్థలు ఇన్నీ అన్నీ కావు. బస్సు ఏ సమయానికి వస్తుందో తెలియదు. గంటల తరబడి నిరీక్షించేందుకు ప్రయాణికులు అలవాటు పడిపోయారు. కనీస చార్జీ రూ.5గా ఉండే చార్జీ ప్రస్తుతం రూ.10కి పెంచేశారు. 7 కిలోమీటర్లు ప్రయాణం చేస్తే రూ.20 వసూలు చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నుంచి పెడనకు గతంలో రూ.10 ఉండేది. ఇప్పుడు రూ.20కి పెంచేశారు. దీంతో సామాన్య ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. బస్సు చార్జీ, ఆటో చార్జీ ఒకటే కావడంతో గ్రామాల్లోని ప్రయాణికులు ఆటోలు ఎక్కేస్తున్నారు. పెడన నుంచి జిల్లా కేంద్రానికి రోజూ వెళ్లేవారు ఎందరో ఉన్నారు. చార్జీలు పెరగడంతో వారు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. గతంలో మచిలీపట్నం నుంచి చల్లపల్లికి రూ.20లు ఉండే చార్జీని రూ 30కి పెంచేశారు. నిడుమోలుకు రూ.20 చార్జీని రూ.30కి పెంచేశారు. గుడివాడకు రూ.30 నుంచి రూ.40కు, బంటుమిల్లికి రూ.30 నుంచి రూ.40కు పెంచేశారు. ఇలా బస్సు చార్జీలు పెంచడంతో ప్రయాణికులు ఆర్థికంగా కుంగిపోయారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే పల్లె వెలుగు బస్సులు మచిలీపట్నం డిపోలో 35 సర్వీసులున్నాయి. అవనిగడ్డ డిపోలో 19, గుడివాడలో 24 ఉన్నాయి.

ఇంత ఎత్తున చార్జీలు ఎప్పుడూ పెంచలేదు

మాదివాడ రాము, ప్రయాణికుల సంఘం నేత



ఆర్టీసీ చార్జీలు ఇంత భారీగా పెంచిన దాఖలాలు లేవు. మచిలీపట్నానికి వచ్చే రోల్డుగోల్డు, వ్యవసాయ కార్మికులు బస్సులు ఎక్కేందుకు భయపడుతున్నారు. వాళ్లకు వచ్చే రోజు వారీ కూలీలో సగానికి సగం బస్సు చార్జీలకే పోతుంది. గ్రామీణ ప్రాంత ప్రయాణికుల ఇబ్బందులపై పాలకులు దృష్టి సారించడం లేదు. బస్సులు శుభ్రంగా ఉండటం లేదు. మరమ్మతులు కూడా చేయించడం లేదు.

నందిగామను ఆదర్శ నియోజకవర్గంగా
తీర్చిదిద్దుతా..!



నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే తన ధ్యేయమని నందిగామ నియోజకవర్గ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఐదేళ్ల వైసీపీ అసమర్థ పాలనతో మూలనపడిన సాగు, తాగునీటి పథకాలను బాగు చేయటంపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. కూటమిలో పేర్కొన్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ సజావుగా అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఇప్పించేందుకు, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా ఉద్యమాన్ని బలోపేతం చేస్తానన్నారు. ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఆమె ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు మీకోసం.. - నందిగామ/కంచికచర్ల

ప్రచారం ఎలా సాగుతోంది?

ఎన్నికల ప్రచారం చురుగ్గా సాగుతుంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి, పరిస్థితులను వివరించి, ఓట్లు అభ్యర్థిస్తున్నా. కూటమిని గెలిపించాల్సిన అవశ్యకత, అవసరాన్ని ప్రజలకు విపులంగా వివరిస్తున్నా.అన్ని వర్గాల నుంచి ప్రజల స్పందన బాగుంది. పొలిమేర్ల వరకు మేళతాళాలతో ప్రజలు ఎదురేగి స్వాగతం పలుకుతున్నారు. ప్రచారంలో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రజలు ఏకోన్ముఖంగా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని నిర్ణయించుకున్నారు. సైకో పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు స్పష్టమైన వైఖరితో ఉన్నారు. అన్ని వర్గాల మద్దతు లభిస్తోంది.

వైసీపీ పాలనపై జనాభిప్రాయం?

వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులకు అందటం లేదు. ఖాతాల్లో సొమ్ములు పడటం లేదు. బటన్ నొక్కుడు డొల్ల అన్నది ప్రజలకు అర్థమైంది. అభివృద్ధి రహిత వైసీపీ పాలనను ప్రజలు చీత్కరిస్తున్నారు. విధ్వంసం, అవినీతి, అవకాశవాద వైసీపీకి బుద్ధి చెప్పాలన్న పట్టుదలతో ఉన్నారు. టీడీపీపై సానుకూల ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

కూటమి నేతలతో సమన్వయం?

బలమైన సంబంధాలతో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి నడుస్తున్నాయి. ఆయా పార్టీల తరుపున సీట్లు ఆశించిన నేతలు కూడా అధినేతల నిర్ణయానికి కట్టుబడి పని చేస్తూ ఆదర్శవంతమైన కూటమిగా కనిపిస్తోంది. చంద్రబాబు దార్శనికత, మోదీ బలమైన నాయకత్వం, పవన్ కల్యాణ్ చరిష్మాతో నేను భారీ మెజారిటీతో గెలవబోతున్నా.

ప్రత్యర్థి బలాలు, బలహీనతలు?

ప్రత్యర్థికి ప్రజాబలం లేదు. వారికున్న ఏకైక బలం అక్రమంగా కూడగట్టిన డబ్బు మాత్రమే. ఆ డబ్బు నా దగ్గర లేదు. అధికారం అడ్డు పెట్టుకుని అవినీతి, అక్రమాల్లో కూరుకుపోవటం, ప్రజలకు చెందాల్సిన ప్రకృతి సంపద ఇసుక, మట్టి, గ్రావెల్ దోపిడీ చేయటం, నివేశన స్థలాల భూముల కొనుగోళ్లలో భారీగా అవకతవకలకు పాల్పడటం. ద్వితీయ శ్రేణి నేతల్లో అసంతృప్తి నెలకొనటం. చెప్పుకోదగిన అభివృద్ధి చేయలేకపోవటం ప్రత్యర్థికున్న బలహీనతలు.

- సాగు, తాగునీటి పథకాలను బాగుచేయడంపై ప్రత్యేక దృష్టి
- మహిళల డ్వాక్రా ఉద్యమాన్ని బలోపేతం చేస్తా
- సుబాబుల్‌కు ప్రత్యేక కమిటీ వేసి ధర తగ్గకుండా చర్యలు
- నందిగామ, కంచికచర్ల మధ్య ఆటోనగర్ ఏర్పాటుకు కృషి
- కేంద్రం ప్రతిపాదించిన బల్క్‌డ్రగ్ పరిశ్రమను నందిగామకు తెస్తా

ప్రజలకు మీరిచ్చే హామీలేంటి..?

చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధి కొనసాగిస్తా. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన, మరమ్మతులకు నోచుకోని రహదారులను గెలిచిన ఏడాదిలోనే బాగు చేయిస్తా. వ్యవసాయాభివృద్ధికి చర్యలు చేపడతా. 63 ఎత్తిపోతల పథకాల కింద 70వేల ఎకరాలు సాగవుతున్నాయి. వైసీపీ వచ్చాక మూతపడ్డాయి. కూటమి అధికారంలోకి రాగానే పూర్తిగా మరమ్మతులు చేపట్టి నీరందించే ఏర్పాటు చేస్తా. సుబాబుల్‌కు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ధర తగ్గకుండా చర్యలు చేపడతా. పట్టణ ప్రజల మంచినీటి అవసరాలు తీర్చేందుకు రూ.100కోట్లతో కృష్ణానదిపై మంచినీటి పథకం నిర్మాణం చేపడతా. పేదలకు సంపన్నులు నివసించేలా గేటెడ్ కమ్యూనిటీ తరహా జీప్లస్‌త్రీ ఇళ్లను పూర్తిచేసి ఉచితంగా అందిస్తా. ట్రామా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తా. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు లబ్ధిదారులకు అందజేసేందుకు వారధిలా పనిచేస్తా. డీవీఆర్ అండ్ టీపీఆర్ మినీ స్టేడియం, నందిగామ, కంచికచర్ల పట్టణాల్లో ఆటోనగర్ ఏర్పాటు, గుడిమెట్ల ఏపీఐఐసీ భూముల అభివృద్ధి చేసి ఐదేళ్లలో పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్ది ఉపాధి అవకాశాలు పెంచుతా.బల్క్ డ్రగ్ పరిశ్రమలు నందిగామలో ఏర్పాటు చేయిస్తా. సమగ్రాభివృద్ధికి నిర్మాణాత్మకంగా ముందుకెళ్తా

పెనమలూరు నియోజకవర్గ ప్రజలకు
నమ్మినబంటుని



పెనమలూరు నియోజకవర్గ పరిస్థితులు తెలిసిన వ్యక్తి.. సమస్యలు, వాటి పరిష్కారంపై పూర్తి అవగాహన నేత బోడె ప్రసాద్. ఈసారి ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిచేసి, నిలిచిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తానంటూ హామీ ఇస్తున్నారు. ఈసారి ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున పెనమలూరు అసెంబ్లీ బరిలో ఉన్నారు. కూటమి ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ప్రచారం చేసి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడానికి కట్టుబడి ఉన్నానన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో దూసుకెళుతూ బిజీగా ఉన్న ఆయన్ను ఆంధ్రజ్యోతి కలిసింది. ఈ సందర్భంగా ఆయన చెప్పిన వివరాలు మీకోసం.. - పెనమలూరు

- ఐదేళ్లుగా నిత్యం ప్రజల్లో ఉన్నా..
- నియోజవర్గ సమస్యలు తెలుసు
- టీడీపీ మొదలుపెట్టి వైసీపీ నిలిపేసిన పనులు పూర్తి చేస్తా
- బందరు రోడ్డుకు సమాంతరంగా 80 అడుగుల రోడ్డు
- కూటమి మేనిఫెస్టో పూర్తిస్థాయి అమలుకు కృషి
- మైలవరం, పెడనలో చెల్లని జోగి నాకు ప్రత్యర్థి కానే కాదు
- భారీ మెజార్టీతో గెలుస్తా..

ప్రచారం ఎలా సాగుతోంది...

గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచే ప్రజలతో మమేకమై తాను ఎందుకు ఓడిపోయానో ఆత్మ పరిశోధన చేసుకున్నా. నావల్ల ఏమైనా పొరపాటు జరిగితే ఇక జరగవని పార్టీ కార్యకర్తలకు, కొత్త, పాత నేతలకు చెప్పా. నేనే నమ్మకస్తుడనని, అభివృద్ధి చేసేది తానేనని ప్రజలకు చెబుతూ ఐదేళ్లుగా ప్రజల్లోనే తిరిగా, వారి ఆదరాభిమానాలు సంపాదించుకొన్నా. ఈఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తా. ఎవరికే చిన్న ఇబ్బంది వచ్చినా తక్షణం స్పందిస్తా. అందుకే నేనుగానీ, నా కుటుంబ సభ్యులుగానీ ప్రచారానికి వెళ్తుంటే ప్రజలు ఆదరించి. అక్కున చేర్చుకుంటున్నారు.

కూటమి మేనిఫెస్టో ఎలా ఉంది?

కూటమి ప్రకటించిన ప్రతి హామీ అమలూ సాధ్యమే. దీంతో అన్ని వర్గాల అభివృద్ధి, ప్రజల స్థితిగతులూ మారతాయని నమ్ముతున్నా. సైకో జగన్‌రెడ్డి అరాచక పాలనలో అన్ని వ్యవస్థలూ నాశనమయ్యాయి. చంద్రబాబు సీఎం అయితే తప్ప ప్రజల కష్టాలు తీరవు. తాను ఎమ్మెల్యేగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నియోజకవర్గానికి మంచి జరుగుతుంది.

ఐదేళ్ల వైసీపీ పాలనపై జనాభిప్రాయం?

ఐదేళ్లుగా రాష్ట్రంలో అసలు పాలనే లేదు. సైకో జగన్ పాలనతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటి వరకు అత్యంత చెత్త ప్రభుత్వం ఇదేనని ప్రజలు చెబుతున్నారు.

కూటమి నేతల్లో సమన్వయం

కలిసి ఉంటే కలదు సుఖం అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలు కూటమి పార్టీలైన జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతున్నారు. చిన్నపాటి సమన్వయ లోపాలుంటే తాను, కూటమిలోని ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలకు సర్ది చెబుతున్నాం.

ప్రత్యర్థి జోగి బలాలు, బలహీనతలు

వైసీపీలో అత్యంత బలహీనుడైన, ఎక్కడా చెల్లని నాణెంలాంటి వ్యక్తిని వైసీపీ అభ్యర్థిగా నిలబెట్టారు. మైలవరంలో చెల్లకపోవడంతో పెడనకు, అక్కడా భూదందాలు, ఇసుక, మైనింగ్, ఆఖరుకు మట్టిని వదలక అరాచకాలు పెచ్చు మీరడంతో వైసీపీ అధిష్టానానికి నచ్చక పెనమలూరు పంపారు. అక్కడి ప్రజలు ఫోన్‌లు చేసి జోగిని ఎన్నుకొంటే అంతే గతని చెప్పడంతో ఇక్కడి ప్రజలు ఈసారి టీడీపీకే ఓట్లు వేద్దామని నిర్ణయించుకున్నామని చెబుతున్నారు.

ప్రజలకిచ్చే ప్రధాన హామీలేంటి?

టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణంలో ఉండి వైసీపీ హయాంలో పెండింగ్ పడిన యనమలకుదురు, కుందేరు వంతెన నిర్మాణాలను ఏడాదిలో పూర్తిచేస్తా. రైవస్ కాల్వలపై ఉప్పలూరు వంతెన, ప్రొద్దుటూరు-బొడ్డపాడు, ఉప్పలూరు-కేసరపల్లి, గొడవర్రు-రొయ్యూరు, వన్నేరుపై తెన్నేరు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా. కంకిపాడు లాకుల వద్ద 4 వంతెనల నిర్మాణానికి గతంలో నిధులు తెచ్చా, వాటి పూర్తికి కృషి చేస్తా. వైసీపీ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన పంట కాల్వ రోడ్డు నిర్మాణాన్ని, బందరు రోడ్డుకు సమాంతరంగా నా హయాంలో నిర్మించతలపెట్టిన 80 అడుగుల రోడ్డును, మరో 3 రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి బందరు రోడ్డుపై ట్రాఫిక్ భారాన్ని తగ్గిస్తా. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదార్ల కోసం నియోజకవర్గ స్థాయిలో 5సెంట్లు కేటాయించి భవన నిర్మాణానికి కృషి చేస్తా. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఇళ్ల స్థలాల లే అవుట్లలో లోటుపాట్లు సరిదిద్ది లబ్ధిదారులకు న్యాయం చేస్తా. బీసీ, ఎస్సీ, ఎస్టీలను సబ్ ప్లాన్ నిధులతో న్యాయం చేస్తా. బీసీ కాలనీలను అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తా. ముస్లింలకు టీడీపీ అమలు చేసిన అనేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. వారి సంక్షేమానికి పథకాలను పునరుద్ధస్తాం

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	153, 162, 173
చికెన్ విత్ స్కిన్	294
చికెన్ స్కిన్‌లెస్	304



నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.85

వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో లక్ష్మీ నృసింహ సుదర్శన యాగం



గుడివాడ : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో వీరాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం లక్ష్మీ నృసింహ సుదర్శన యాగం నిర్వహించారు. యజ్ఞకర్తలుగా మాజీ కౌన్సిలర్లు పొట్లూరి కృష్ణారావు, వసంతవాడ దుర్గారావు దంపతులు పీటలపై కూర్చొని యాగాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు యలవర్తి శ్రీనివాసరావు, దింట్యాల రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



పెడన రెండో వార్డులో ప్రచారం చేస్తున్న దేవినేని ఉమా, కాగిత కృష్ణప్రసాద్



చిన్నాపురంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర



పామర్రులో జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా



ఘంటసాలలో ప్రచారం చేస్తున్న ఎన్నారై రంగనాథబాబు

చేనేతకు పూర్వవైభవం తెస్తాం

పెడన, మే 8 : కూటమి విజయంతో చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువచ్చి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతామని పెడన నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావులతో కలిసి చేనేత కార్మికులు అధికంగా పెడన పట్టణంలోని రెండు, మూడు వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, పెడనలో టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తానని, కలంకారీ వస్త్రాలను శుభ్రం చేసుకునేందుకు పది ఎకరాల భూమి కేటాయించి నీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, పెడన నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు, సాగు, తాగునీరు సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ, బీసీలను సామాజికంగా, రాజకీయంగా ఎదిగేలా చేసింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కూటమి నాయకులు యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, అబ్దుల్ ఖయూం, రహమాన్ బేగ్, మామిడి లక్ష్మీనారాయణ గుప్తా, పరసా సూర్యనారాయణ, ఊటుకూరి శ్రీగిరి, బూసం ఆనందరావు, హమీదుల్లా, మట్టా శివపావని, వీణం శ్రీనివాసరావు, వాసా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ దళిత నాయకుడు గుల్లంకి మాధవ వైసీపీకి గుడ్‌బై చెప్పారు. వంద మంది తన అనుచరులతో కలిసి పెడన నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కృష్ణప్రసాద్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన మాధవను, ఆయన అనుచరులను మాజీ మంత్రి దేవినేని ఉమా అభినందించారు.



కూడూరులో కాగిత కృష్ణప్రసాద్‌కు హారతి ఇస్తున్న మహిళ

వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

పెడన రూరల్ : ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత పతాక స్థాయికి చేరిందని పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. కొంకేపూడి, ఈదుమూడి,నడుపూరు, కూడూరు, నందిగామ, దావోజిపాలెం, శేరీవర్తర్లపల్లి, పుల్లపాడు, నేలకొండపల్లి, చోడవరం, పుల్లపాడు గ్రామాల్లో బుధవారం రోడ్‌షో నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, రాజనాల గౌతుమోహనరావు, చీర్ల కృష్ణ, పామర్తి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందివాడ (పోలుకొండ) : కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ నాయకులు బొర్రా సత్యనారాయణ, అరెకపూడి రామశాస్త్రి, ఉప్పల వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ మానేపల్లి జాన్సీకుమారి ఆధ్వర్యంలో బుధవారం పోలుకొండలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు కురమ శ్రీనివాసరావు, బొర్రా శాంతి, మీగడ ప్రేమ్ కుమార్, బాలినేనేని నాగేశ్వరరావు, గుత్తికొండ నాని, సర్వేశ్వరరావు, కోనేరు రవి, బొర్రా పద్మ, శ్రీనివాసరావు, పెయ్య జోజి రామారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొల్లు రవీంద్రకు బ్రహ్మరథం

మచిలీపట్నం టౌన్ : బందరు మండలం చిన్నాపురం, రుద్రవరం, గొల్లపాలెం, నెలకుర్రు గ్రామాల్లో బుధవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణతో కలిసి కొల్లు రవీంద్ర విస్తృతంగా ఇంటింటికీ పర్యటించారు. మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు. గజమాలలతో కొల్లు రవీంద్రకు స్వాగతం పలికారు. చిన్నాపురంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల కార్పొరేషన్లను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, దీని వల్ల ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా బలపడలేకపోయారన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, నగర టీడీపీ అధ్యక్షుడు ఎండి ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, వాలిశెట్టి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



పెదపట్నంలో రవీంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు

పెదపట్నంలో టీడీపీలో చేరికలు

మచిలీపట్నం టౌన్ : బందరు మండలం పెదపట్నం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు బుధవారం రుద్రవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. పెదపట్నం శివారు కొత్తూరు గ్రామానికి చెందిన విద్యా కమిటీ చైర్మన్ అడ్డాల సత్యనారాయణ, ఎలిశెట్టి కన్నా తదితరులు టీడీపీలో చేరారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, వాలిశెట్టి తిరుమలరావు, వాలిశెట్టి మల్లి, కుంచే నాని, లంకే నారాయణ ప్రసాద్, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ కాంతారావు, నాలి మాధవ, కాసాని భాగ్యారావు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్ రోడ్‌షో

కోడూరు : హంసలదీవి, పాలకాయితిప్ప, ఉల్లిపాలెం, హరిపురం, శ్రీరామపురం, కోడూరు, ఇస్మాయిల్ బేగ్ పేట, నక్కవానిదారి, లింగారెడ్డిపాలెం, చినగూడుమోటు, మందపాకల, పోటుమీద, పెదగూడుమోటు, పాదాలవారిపాలెం, చింతకోళ్ల, జరుగువానిపాలెం గ్రామాల్లో మండలి బుద్ధప్రసాద్ రోడ్‌షో నిర్వహించారు. బండే శ్రీనివాసరావు, మర్రే గంగయ్య, ఒడుగు నాగబాబు, పార్టీ శ్రేణులు ఉల్లి శేషగిరిరావు, దామెర్ల నారాయణ, కూరాకుల ప్రసాద్, సుంకర లక్ష్మీ, తోట రాంబాబు, ఉల్లి చిన్నబాబు, బొలిశెట్టి విఠల్ రావు, విజ్జినేని శివాజీ, కడవకొల్లు నాంచారయ్య, బడే పిచ్చియ్య, అప్పికట్ల రవీంద్ర, ఇమ్రాన్, పిల్లి మల్లిఖార్జునరావు, కాగిత రామారావు, వేములపల్లి రాజేష్, గోగినేని సోమశేఖరరావు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. లింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన దారపు రెడ్డి సాయి బాబు, మందపాకల మాజీ సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి జనసేన పార్టీలో చేరారు. **నాగాయలంక :** ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ భావదేవరపల్లి నుంచి కమ్మనమోలు, సంగమేశ్వరం, చోడవరం, నంగేగడ్డ, మర్రిపాలెం గ్రామాల మీదుగా కూటమి నేతలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. మెండు లక్ష్మణరావు, మండవ బాలవర్ధిరావు, భోగాది రమాదేవి, మండలి ఉదయభాస్కర్, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, మండలి రాజేష్, లకనం నాగాంజనేయులు, విశ్వనాథపల్లి భిక్షం, ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి మస్తాన్, కొప్పనాతి వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి మల్లిఖార్జునరావు, కొక్కిలిగడ్డ నాగరాజు, శివానందరావు పాల్గొన్నారు. కాగా, భావదేవరపల్లికి చెందిన వైసీపీ నేత, ఆర్‌బీకే డైరెక్టర్ పి.రత్నారావు బుధవారం ముమ్మారెడ్డి శ్రీనివాసరావు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు వెంకట్రామ్ జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. దిడ్ల రత్నారావు కూడ జనసేనలోకి చేరారు. **అవనిగడ్డ :** మండల టీడీపీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు నేతృత్వంలో, తెలుగుదేశం జనసేన నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఘంటసాల రాజమోహనరావు, మత్తి శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్, బడే సుబ్బారావు, బాషా, ఆనంద్, పులిగడ్డ నాంచారయ్య పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్ :** మండలి బుద్ధప్రసాద్, వల్లభనేని బాలశౌరి విజయాన్ని కాంక్షిస్తూ చిరువోలులంక, రామచంద్రపురం గ్రామాల్లో కూటమి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలి కోడలు సాయి సుప్రియ, జనసేన పార్టీ



రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, గుడివాక శేషుబాబు, బొప్పన భాను, సింహాద్రి పవన్, కటికల్ వసంత్, బొప్పన భాను, మత్తి కృష్ణయ్య, కమ్మిలి సాయి భార్గవ్, కమ్మిలి గోపాలరావు, సనకా బసవయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు. **నాగాయలంక :** సంగమేశ్వరం, కమ్మనమోలు, నాలి, సొర్లగొంది గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి బాలశౌరి కుమారుడు వల్లభనేని అనుదీప్, మండలి బుద్ధప్రసాద్ కుమారుడు మండలి వెంకట్రామ్ రోడ్‌షో నిర్వహించారు. మండవ బాలవర్ధిరావు, మెండు లక్ష్మణరావు, లకనం నాగాంజనేయులు, కన్నా నాగరాజు, తిరుమలశెట్టి మస్తాన్ రావు, తుంగల కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ఘంటసాల :** రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులుగా బరిలో ఉన్న వారికి అవకాశం కల్పించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కుమార్తెలు అవనిజ, కృష్ణప్రభ కోరారు. లంకపల్లిలో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, పరుచూరి సుభాష్ చంద్రబోస్, గుత్తికొండ కళ్యాణ్, పరిశె చలపతి, గువ్వాబత్తిన నాగేశ్వరరావు, ఆవుల ధర్మ వెంకట నరసయ్య, దిరిశం వెంకట్రావు, బుల్లా కిషోర్, గుత్తికొండ వరప్రసాద్, యార్లగడ్డ వీరభద్రరావు, అంబటి వెంకటేశ్వరరావు, రవి, కుంపటి అరుణ్ కుమార్, లక్ష్మణరావు, జనసేన నాయకులు సిద్ధినేని కుమార్ రాజా, సుగ్గున పవన్ కుమార్ పాల్గొన్నారు. **చల్లపల్లి :** బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ ఆముదార్లంకలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చల్లపల్లి నారాయణరావు నగర్‌లో టీడీపీ, జనసేన నేతలు ప్రచారం చేశారు. లక్ష్మీపురం, మంగళాపురం, వక్కలగడ్డ గ్రామాల్లో ప్రచారం జరుగుతోంది.



టీడీపీలోకి చల్లపల్లి వైసీపీ నాయకులు

చల్లపల్లి : బందరులో జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు సమక్షంలో రామానగరానికి చెందిన వైసీపీ రైతు నాయకులు పర్వతనేని రామకృష్ణ కొల్లూరి సాంబశివరావు, శ్రీకాకుళానికి చెందిన సూరపనేని కిషోర్, సూరపనేని రమేష్, లక్ష్మీపురానికి చెందిన కారుమూరి ప్రభుదాస్, కారుమూరి కిషోర్, దాసరి శివాజీ, మంగళాపురానికి చెందిన తుమ్మా శ్రీనివాసరావు టీడీపీలో చేరారు. కొనకళ్ల బుల్లయ్య, మోర్ల రాంబాబు, బోలెం నాగమణి, నిడమానూరి దిలీప్‌కుమార్, గోరిపర్తి సుబ్బారావు, మాలెంపాటి శ్రీనివాసరావు, ముమ్మనేని నాని, తొట్టెంపూడి మల్లి, తాతా ప్రదీప్ పాల్గొన్నారు.

కూటమికి ఎన్‌ఆర్‌ఐల ప్రచారం

ఘంటసాల : కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ దిరిశంవాని దళితవాడలో ఎన్‌ఆర్‌ఐ రంగనాథ్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, బండి పరాత్పరరావు, బాల కోటయ్య, గొర్రెపాటి శ్రీను, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో...



కపిలేశ్వరపురం (పమిడిముక్కల) : కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పారిశ్రామికవేత్త తాతినేని రమేశ్, ఎన్‌ఆర్‌ఐలు తాతినేని విజయ్‌బాబు, కొల్లిపర యుగంధర్, వాసు కపిలేశ్వరపురం ఎస్సీ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. పర్యటించి సైకిల్, గాజుగ్లాసు గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ముస్లింల సంక్షేమం టీడీపీకే సాధ్యం : కుమార్ రాజా

పామర్రు : ముస్లిం మైనార్టీల సంక్షేమం టీడీపీకే సాధ్యమని పామర్రు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా అన్నారు. పాలశీతల కేంద్రం ఫంక్షన్ హాల్‌నందు ముస్లింల ఆత్మీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా, జమీగొల్వేపల్లికి చెందిన వైసీపీ నాయకులు చందోలు కీర్తి, కొడాలి సంతోషమ్మ, కొమరవోలుకు చెందిన బుజ్జమ్మ, శ్రీదేవిల నేతృత్వంలో 200 మంది మహిళలు టీడీపీలో చేరారు. జనసేన ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లక్ష్మీ శ్యామల, తదితరులు పాల్గొన్నారు. కొండిపర్రు గ్రామంలో మంగళవారం రాత్రి వైసీపీ చెందిన దాదాపు 50 కుటుంబాలు కుమార్‌రాజా సమక్షంలో టీడీపీలో చేరారు. గ్రామ టీడీపీ సీనియర్ నేత నూకవరపు వీరాంజనేయులు, కిరణ్, పసుపులేటి విజయారావు, సువర్ణ రాజు, తలారి కృష్ణ, దాసరి రాంబాబు, శివయ్య, కె.భూషణ్, పోతిన మారుతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ శ్రేణులు బుధవారం బాపూజీపేట, అరండల్‌పేట తదితర ప్రాంతాల్లో మన ఇంటికి వర్ల కుటుంబం పేరుతో ప్రచారం నిర్వహించారు. పరసా సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు, పామర్తి వెంకయ్య, వీరంకి వెంకటేశ్వరరావు, మోహనరావు, దాలిపర్తి ప్రసాద్, పాండు, సందీప్, చాట్ల రమేష్, కేదరశిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కాజలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వర్ల కుమార్ రాజా

సేవకుడిగా పనిచేస్తా

కూచిపూడి : కూటమి అభ్యర్థిగా తనను ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని వర్ల కుమార్ రాజా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మొవ్వ మండలంలోని కాజ, కోసూరు, వేములమడ, కుంపటివానిగూడెం, కొండవరం, పెదముత్తేవి తదితర గ్రామాల్లో ఓట్లు అభ్యర్థించారు. నన్నపనేని వీరేంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, తాతా నారాయణరావు, దేవినేని రమేష్, వీరంకి తులసీదాసు, యార్లగడ్డ శ్రీనివాసరావు, కూటమి నేతలు, పాల్గొన్నారు.

సమస్యాత్మక నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించండి

● ఎన్నికల పరిశీలకులకు కొనకళ్ల విజ్ఞప్తి

మచిలీపట్నం టౌన్ : గన్నవరం, గుడివాడ సమస్యాత్మక అసెంబ్లీ నియోజకవర్గ స్థానాల్లో జరుగుతున్న ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాలని మచిలీపట్నం పార్లమెంటు సెగ్మెంట్ ఎన్నికల పరిశీలకునిగా నియమితులైన జాన్‌కింగ్స్, శాంతిభద్రతల పరిశీలకుడు అక్కునూరు ప్రసాద్‌లను బుధవారం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వ అధికారులు కొంత మంది వైసీపీకి సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గాల్లో పోలీసు బలగాలను పెంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. కొనకళ నారాయణరావుతో పాటు బత్తిన దాసు, యార్లగడ్డ సీతారామయ్య పాల్గొన్నారు.



జాన్‌కింగ్స్‌కు వినతిపత్రం అందజేస్తున్న కొనకళ్ల నారాయణరావు

పూషడంలో ఆరు కేసుల అక్రమ మద్యం స్వాధీనం

ఘంటసాల : మొవ్వ పరిధిలోని పూషడం గ్రామంలో ఆరు కేసుల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ అధికారులు తెలిపారు. 180 ఎంఎల్ పరిమాణం కలిగిన 288 సీసాలను స్వాధీనం చేసుకుని భీమా వెంకటేశ్వరరావును అరెస్టు చేసి మొవ్వ మేజిస్ట్రేట్ రాజన్ ఉదయ్ ప్రకాష్ ఎదుట హాజరుపర్చగా, 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు మొవ్వ ఎస్ఈబీ అధికారి వి.దేవరామరాజు తెలిపారు. వీఆర్వో తోట రవికుమార్, ఎస్ఈబీ ఎస్సై పి.హేమ సుష్మిత, హెడ్‌కానిస్టేబుల్ పి.రంగబాబు, సిబ్బంది రాజ్‌కుమార్, అహ్మద్, గోపినాథ్, ఎక్సైజ్ ఎస్సై ఎస్‌కె.సుభాణి, హెడ్‌కానిస్టేబుల్ డి.రామకృష్ణ పాల్గొన్నారు.



యానాదులకు దోమ తెరల పంపిణీ

నాగాయలంక : ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా మర్రిపాలెం గ్రామంలో 15 మంది యానాదులకు మునగాల కుటుంబరావు ఆర్థిక సాయంతో దోమల తెరలు పంపిణీ చేశారు. నాగాయలంక రెడ్‌క్రాస్ చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్, వైస్ చైర్మన్ మునగాల కుటుంబరావు, చిట్టా శేఖర్, బండ్రెడ్డి శ్రీనివాసరావు, మండ వెంకటేశ్వరరావు (బాబు మాస్టర్), బండ్రెడ్డి లీలా కృష్ణ, మిరియాల కరుణాకర్ పాల్గొన్నారు.



ప్రశాంతంగా ఇ-సెట్

పెడనరూరల్ : నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇ-సెట్ ప్రశాంతంగా జరిగింది. పరీక్షలకు 384 మంది విద్యార్థులకు గాను, 379 హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ బి.ఆర్.ఎస్.రెడ్డి తెలిపారు.

ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు : టీడీపీ నేతలు

అవనిగడ్డ, మే 8 : ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని కూటమి నాయకులు ఆరోపించారు. అవనిగడ్డలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన, టీడీపీ నాయకులు సమావేశం నిర్వహించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, రాజనాల వీరబాబు మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకూ బీజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అమలు చేయలేదన్నారు. కోర్టుల రక్షణ తొలగించటానికి రెవెన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ ఈ చట్టం తెచ్చారన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే తీర ప్రాంత ప్రజలను మరలా మోసం చేయటానికి ప్రయత్నిస్తున్నారన్నారు. బచ్చు రఘునాథ్, అడపా శ్రీను, మెగావత్ గోపి, మెరుగు సోమిరెడ్డి, గుంటూరు వినయ్, కం చర్ల ఆనంద్, బచ్చు అబ్బాయి, కొల్లూరి వాసు, లంకేశ్వరరావు పాల్గొన్నారు.

అరటి రైతులకు అకాల నష్టం

తోట్లవల్లూరు : మండలంలో మంగళవారం రాత్రి సుడిగాలికి అరటి తోటలు ధ్వంసమయ్యాయి. లంకల్లో అధికంగా వందెకరాల వరకు అరటి తోటలు విరిగిపడిపోయాయి. పిందె గెలలతో ఉన్న తోటలు విరగటంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పంట నష్టాన్ని నమోదు చేయించి పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



కోడూరులో లక్ష్మీగణపతి హోమం



కోడూరు : కోడూరులోని సిద్ధిబుద్ధి సమేత ప్రసన్న గణపతి దేవాలయం వద్ద లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ఆలయ ఆరో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నవ విధ అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఏర్పాట్లను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

పట్టాభి స్మారక భవనాన్ని కూటమి నిర్మించాలి

మచిలీపట్నం టౌన్ : కూటమి అధికారంలోకి రాగానే పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించాలని టీడీపీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి పి.వి. ఫణికుమార్ కోరారు. శిడింబి అగ్రహారంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని నిర్మాణానికి వైసీపీ పాలకులు అడ్డుపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర విజయం సాధిస్తే పట్టాభి స్మారక భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు.

ముస్లిం రిజర్వేషన్లపై వైసీపీ దుష్ప్రచారం : టీడీపీ

మచిలీపట్నం టౌన్ : ముస్లిం రిజర్వేషన్లపై వైసీపీ మైనారిటీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని టీడీపీ నాయకుడు షేక్ అసీఫ్ అలీ అన్నారు. టీడీపీ కార్యాలయంలో ఆసీఫ్ అలీ, ఎండి జిలానీ, బాషా, గౌస్, నాగూర్, సయ్యద్ హాజీ తదితరులు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత హజ్ యాత్రీకులపై భారం మోపారని, దుల్హన్, రంజాన్ తోఫాలను ఎత్తివేశారన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి : ఈఆర్వో శ్రీదేవి

పామర్రు : పామర్రు ఎస్సీ నియోజకవర్గంలో పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు.నియోజకవర్గంలో ఐదు మండలాల్లో మొత్తం 238 పోలింగ్ బూత్‌లకు అవసరమైన ఈవీఎంలు సిద్ధం చేశామన్నారు. 25 మంది రూట్ అధికారులను, 19 మంది సెక్టోరియల్ అధికారులను నియమించామన్నారు. పోలింగ్ విధులకు 1672 మందిని కేటాయించామన్నారు. 12వ తేదీ ఉదయం 8గంటల నుంచి పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, మెటీరియల్ అందజేస్తామన్నారు. గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావస్తోందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సౌకర్యం, తాగునీటి ఏర్పాట్లుకు చర్యలు తీసుకున్నామన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక వీల్‌చైర్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం చూపే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సహాయ అధికారులు పి.శ్రీపల్లవి, ఎస్.వెంకటలక్ష్మి, కుసుమ కుమారి, కె.వెంకట మాధవరావు, సత్యనారాయణ, గోపాల్, జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

నాగాయలంక : ఒకటో వార్డుకి చెందిన ఆలూరి వెంకటేశ్వరరావు (72) బుధవారం మృతి చెందాగా, కుటుంబసభ్యులు సహకారాలతో అతడి కళ్లను శంకర కంటి ఆసుపత్రికి దానం చేశారు. డాక్టర్ అరుణ్, సిబ్బంది నాగాయలంకకు వచ్చి నేత్రాలను సేకరించి ఐ బ్యాంక్‌కు తరలించారు.

10 గంటల్లోపు ఓటు వేసిన వారికి ఉచిత దంత పరీక్షలు

మచిలీపట్నం టౌన్ : ఈనెల 13వ తేదీన 10 గంటల్లోపు ఓటు వేసిన ఓటర్లకు అన్ని దంత వైద్యశాలల్లో ఉచిత దంత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యదర్శి వి.కిరణ్‌కుమార్, డాక్టర్ రావి శ్రీనివాసరావు తెలిపారు. ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఉదయం 10గంటల్లోపు ఓటు హక్కు వినియోగించుకున్న వారికి మచిలీపట్నంలో ఏ దంత వైద్యశాలలోనైనా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. లాటరీ తీసి రూ. 5 వేల విలువ గల వైద్య చికిత్సను చేస్తామన్నారు.